
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 26, జనవరి 2026 16 పేజీలు



## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

2వ పేజీలో...

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త**

కరీంనగర్ మార్కెట్ రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



# నేడు 77వ రిపబ్లిక్ డే వేడుకలకు..
# యావత్ దేశం ముస్తాబు

2 లో..

అట్టి నేడు స్వేచ్ఛా వాయువులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు సారథ్యంలో, ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత రాజ్యంగాన్ని సొంతంగా రూపొందించి,1950 జనవరి 26న అధికారికంగా భారత శాసనంగా ఆమోదించుకొని ప్రత్యేక పరిపాలనకు పునాదులద్దినారు.దీనితో మనదేశం పరిపూర్ణంగా స్వేచ్ఛ, సమానత్వం,సార్వభౌమ, సామ్యవాద,లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా విరాజిల్లుతూ పేదరికం లేని విరక్షత భారత్ లక్ష్య సాధనగా ప్రభుత్వాలు అభివృద్ధికి పురోభివృద్ధి బాటలు పడుతూ

**మహనీయుల త్యాగాల కీర్తిపతాకం**

**"గణతంత్ర" భారతదేశం**

**వికసిత భారత్ అభివృద్ధికి మొక్కవోని కార్యకృషి**

**వేళ్ళూనుతున్న లంచావినీతి**

**దేశ సంపదంతా సంపన్నుల పిడికిళ్లలో....**

**స్వతంత్ర దేశంలో నేటికీ తాండవిస్తున్న విస్తుగొలిపే ఆకలి కేకలు...**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** దేశం పుట్టింది మొదలు స్వదేశంలో, రాజులు రాజ్యాల పాలనలో ప్రజలు సుబిక్షంగా విలసిల్లినా, అ తధనంతర పరిణామాల్లో ఏర్పడ్డ సంస్థానాలకు తోడు ఎన్నో విదేశీ దండయాత్రపోరాటాలతో అసువులు బాసిన నాటి రాజుల కాలం ముగింపుతో నవాబులు, దొరలు, గాడీల,విదేశీయుల కర్కశత్వ పాలనతో నాటి ప్రజలు నెత్తిన బానిస పొద్దు పొడవంతో,ఆకలి కేకలతో అలమటిస్తూ పీనుగలెత్తిన దుర్వస్థ సమాజంపై నాటి మహనీయులు నడుం బిగించి స్వతంత్ర పోరాటమెత్తి, ప్రాణ త్యాగాలు అర్పిస్తూనే మరణమా... స్వాతంత్రమా అనే పంధాతో ముందుకు సాగి స్వతంత్ర భారత దేశాన్ని సాధించి పెట్టిన నాటి మహనీయుల పోరాట కీర్తి ఘనత అజరామమే..

# ధర్మపురి క్షేత్రాభివృద్ధికి కృషి





## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, ప్రభాతవార్త**

ధర్మపురి ఒక పుణ్యక్షేత్రమని ఇట్టి క్షేత్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో రూ.2.54 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపనలు చేశారు. వివిధ కులాలకు చెందిన కమ్యూనిటీ భవనాలు, పోచమ్మ దేవాలయం, ఇతర అభివృద్ధి పనులను పనులను ప్రారంభించిన అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ ప్రజలు ఆదరించి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని, తదుపరి అందరి ఆశీర్వాదంతో మంత్రిని అయ్యానని అన్నారు. తాను ఓడిన, గెలుపొందిన ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటానని అన్నారు. ధర్మపురికి రెవెన్యూ డివిజన్ ను తీసుకువస్తామని,,అలాగే బస్సు డిపోను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న గోదావరి పుష్కరాల కోసం ముందస్తుగానే పనులు పూర్తి చేయడం జరుగుతుందని, అందుకు సంబంధించిన ప్రణాళికను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈ ఈ లక్ష్మణ్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, జక్కు రవీందర్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్ వివిధ కుల సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు అవార్డు



2 లో..

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది.ఎన్నికల నిర్వహణలోవినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన




# నేడు 77రిపబ్లిక్ డే వేడుకలకు యావత్ దేశం ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి..)

.. నేడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు యావత్ దేశ ప్రజలు జరుపుకోవడం సంగర్వసంతోషమే... అట్టి పండుగలో దేశ ప్రజలమైన మనమందరం కూడా పాలి భాగస్తులమై, మహనీయులకు ఘన నివాళులర్పించి, జాతీయ జండాకు వందనం సమర్పించడం మన భాద్యత.

**వికసిత భారత్ లక్ష్యంగా మొక్కవోని కార్యాకృషి...**

భారతదేశానికి స్వాతంత్రం సాధించుకున్న నాటినుండి నేటి వరకు ఆయా ప్రభుత్వాల పాలకులు అకుంఠిత దీక్షతో పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంగా ముందుకు సాగుతూ, అభివృద్ధి, సంక్షేమ, పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన వసతులు కల్పించేలా బహుళ ప్రాయోజిత కార్యక్రమాలు చేపడుతూ పేదరికం చాలావరకు తగ్గించడంలో మొక్కవోని కార్యాకృషి వహించిన ఘనత ప్రపంచానికి ఆదర్శపాఠం..

**వేళ్ళూనుకుంటున్న అవినీతి....**

మహనీయుల త్యాగాలతో ఏర్పడ్డ ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో కలెక్టర్ మొదలుకొని అటెండర్ ఉద్యోగి వరకూ..? కొందరు ప్రబుద్ధులు అవినీతి లంచావతారులుగా ఏర్పడి దేశ సంపదను అందిన కాడికి దోచుకుంటూ, పోగేసిన నల్లధనాన్ని దేశవిదేశాల బ్యాంకులు, స్విస్ బ్యాంకుల్లో గుట్టు చప్పుడు కాకుండా దాచి ప్రజాభివృద్ధికి కంటకకుంటుగా మారిందనడంలో అతిశయోక్తి కాదనడానికి సాక్షాత్తు ప్రధాని మోడీనే ఎన్నికల మేనిఫెస్టోలో విదేశాల్లో ఉన్న వేల కోట్ల నల్లధనాన్ని భారత్కు రప్పించి ప్రజలకు పంచుతామనే హామీ ఇచ్చిన మాట తెలిసిందే కాగా.. కాగా ఆ దిశగా ప్రభుత్వాలు ముందడుగు వేయకపోవడం వెనుక అంతర్యం ప్రజలకు తెలవాల్సి ఉంది. అందుకు మరో నిదర్శనమే గత 20242025వ సంవత్సరంలో, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వారు ఇచ్చిన నివేదిక ప్రకారం ఆయా అవినీతి దర్యాప్తు సంస్థలైన..సిబిఐ 807,ఏసీబీ 502,ఈడి775 మందిని పలు అవినీతి ఆరోపణల కేసుల్లో పట్టొకొని దర్యాప్తు చేపడుతుండగా, ఇటు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో గత 2025లో 199మందిని పట్టుకొని దర్యాప్తు చేయడం గమనార్హం కాగా ఇది 2023తో పోల్చుకుంటే 60శాతం పెరిగిందని కణంకాల మాట. కాగా ఇట్టి అవినీతి అత్యధికముగా రెవిన్యూ, నీటిపారుదల శాఖల్లోనే అవినీతి కేసులు కావడం గమనార్హం.. కాగా ఇట్టి అవినీతిపై ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా కూడా అవినీతి మూకలకు జంకు బెంకు లేకపోవడం వెనుక ఆంతర్యం ప్రభుత్వాల ఉదాసీనత, భాద్యతను ప్రశ్నిస్తుందనేది వాస్తవం..

**దేశంలో నేటికీ విస్తుగొలుపేలా ఆకలి కేకలు...**

నేడు 77 ఏళ్ల స్వాతంత్ర దేశంలో పూర్వంతో పోలిస్తే దేశంలో నేటికీ ఆకలి కేకలు తగ్గినా కూడా అదే నాటి విస్తు గొలుపే ఆకలి కేకలు నేటికీ దేశంలో అనేక చోట్ల తాండవిస్తూ ఉండడం కొసమెరుపు. దీనికి గల ప్రధాన కారణం ఆర్థిక వెనుకబాటు, సరైన విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు లేకపోవడం దేశ సంపద అందరకు సమానంగా అందేలా చూడడంలో ప్రభుత్వాలు ముందుకు పోవడంలో వెనుకబడడమే ప్రధాన కారణం. కాగా నేటి గణతంత్ర భారతదేశంలో మహనీయులు కలలుగన్న భారతీయ బిడ్డలంగా బాధ్యతతో ముందడుగు వేసి పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చి అట్టికాలను సహకారం చేసి ప్రపంచ ఖ్యాతిగా భారత్ ను నేలపడంలో కృషి చేయాలని ప్రజల తరుపున మహనీయులకాంక్ష...




# జిల్లా కలెక్టర్‌కు అవార్డు

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్తమ కృషికి గాను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి.. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, "జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షి త సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో 'క్లీన్ స్వీప్' లక్ష్యంగా పనిచేయాలి

**పార్టీ గెలుపే పరమావధిగా అందరూ సమన్వయంతో సాగాలి**

**సర్వే ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఇల్లందు నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి మున్సిపల్ ముఖ్య నేతలు, ఆశావహులతో మంత్రి సమావేశం నిర్వహించారు.

**త్వరలోనే ఎన్నికల నగారా**

ఎన్నికల ప్రక్రియ అతి త్వరలోనే ప్రారంభం



కానుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. "వచ్చే నెల మధ్య నాటికి ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. సమయం తక్కువగా ఉన్నందున పార్టీ శ్రేణులు ఇప్పుడే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.

**పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక**

టికెట్ల కేటాయింపులో పూర్తి పారదర్శకత పాటిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ప్రజల ఆమోదం, అభ్యర్థి యోగ్యత ఆధారంగా శాస్త్రీయంగా సర్వే నిర్వహించి, ఆ నివేదికల ప్రకారమే బిఫామ్ ఇస్తామని వెల్లడించారు. పార్టీ పట్ల విధేయత, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని, ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా అర్హులకే సీట్లు దక్కుతాయని భరోసా ఇచ్చారు.

**క్రమశిక్షణే ముఖ్యం.. అందరికీ సముచిత స్థానం**

పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని మంత్రి కోరారు. "ఒకే వార్డులో ఎక్కువ మంది అభ్యర్థులు ఉండటం సహజం. కానీ బిఫామ్ ఒకరికే దక్కుతుంది. టికెట్ రాని మిత్రులు ఆందోళన చెందవద్దు.

పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరినీ గుర్తించి, భవిష్యత్తులో కోఆప్షన్ సభ్యులుగా లేదా ప్రభుత్వంలోని ఇతర పదవుల ద్వారా వారి రాజకీయ గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత నాదే" అని హామీ ఇచ్చారు.

పార్టీ లైన్ దాటకుండా, ప్రతి ఒక్కరూ అధికారిక అభ్యర్థి గెలుపు కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**అభివృద్ధికి నిధుల వెల్లువ**

"ఇల్లందు అభివృద్ధికి ఇప్పటికే కోట్ల రూపాయల నిధులను కేటాయించాం. మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో మన అభ్యర్థులను గెలిపిస్తే,

భవిష్యత్తులో మరింత భారీగా నిధులు తీసుకువచ్చి ఇల్లందు రూపురేఖలు మారుస్తా" అని మంత్రి వాగ్దానం చేశారు. తనను నమ్ముకున్న కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా కాపాడుకుంటానని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు.

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి..)



ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్, ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో కందుల సుధాకర్, పాల్గొన్నారు.



# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

**అదనపు కలెక్టర్**

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :

ఓటు హక్కు అనేది రాజ్యాంగము కల్పించిన వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి అన్నారు. జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కెజీబివి పాఠశాలలో పరిధిలోని జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు వినియోగంపై అవగహన కల్పించారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ఓటు హక్కు ను దుర్వినియోగం చేసుకోకుండా సరియైన అవగాహనతో ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకోవా లన్నారు. 18 ఏండ్లు నిండిన, యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. విద్యార్థులతో అధికారులతో, నాయకులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. మానవహారము నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రాంప్రసాద్, డిప్యూటీ తహాశీల్దార్లు రవీందర్, సంపత్, ఆర్ ఐలు ప్రసాద్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యం... ప్రజల ప్రాణాలతో చెలగాటం

అధిక లోడు ఓబి మట్టి రవాణాపై చర్యలేవి

బిజెపి సీనియర్ నాయకుడు మొలుమూరి శ్రీనివాస్ పటేల్

రామగిరి, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 3 ఏరియాలో ఓబి మట్టి తరలింపు విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని బిజెపి సీనియర్ నాయకుడు మొలుమూరి శ్రీనివాస్ పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రామగిరి మండల కేంద్రంలోని పన్నూరు ఎక్స్ రోడ్ వద్ద భారీ వాహనాలలో ఓబి మట్టిని తలిస్తున్న వాహనాలను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణి అధికారులు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో ఓబి మట్టి అధిక లోడుతో భారీ వాహనాలలో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారన్నారు. ఈ క్రమంలో ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు



లోబడి మట్టి తరలించాలని, దుమ్ము ధూళి లేవకుండా రహదారిపై వాటర్ స్ప్రే చేయాలని, ప్రమాదాలు జరగకుండా రక్షణ భద్రత చర్యలు తీసుకోవాలని, లేనియెడల సంబంధిత అధికారులపై, కేంద్ర బొగ్గు గని శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అలాగే సింగరేణి చైర్మన్, విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొంతుల సురేష్, ఎండి.జానీ, గుండా శంకరయ్య తదితరులున్నారు.

## యోగ సాధనతోనే ఆరోగ్య భారతం

-మానసిక ప్రశాంతతే లక్ష్యంగా శ్రీకృష్ణ అష్టాంగ యోగ ప్రస్థానం

-జూలపల్లిలో కోటి కళింగరాజు గురూజీ పిలుపు

-అష్టాంగ యోగ ప్రాముఖ్యతపై భారీ బైక్ ర్యాలీ

జూలపల్లి,ప్రభాతవార్త:

అష్టాంగ యోగ సాధన ద్వారానే ఆరోగ్య భారతదేశం సాధ్యమని శ్రీకృష్ణ అష్టాంగ యోగ ఆచార్యులు శ్రీ కోటి కళింగరాజు గురూజీ అన్నారు.గత వారం రోజులుగా జూలపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న యోగ శిక్షణ శిబిరంలో భాగంగా ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ......యోగ సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం అలాగే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ఇది అన్ని సమస్యలకు సరైన పరిష్కారమని



పేర్కొన్నారు. కులమతాలకు, వయసుకూ అతీతంగా ప్రతి ఒక్కరూ యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని, ప్రపంచం మెచ్చిన మన ప్రాచీన యోగాను అనుసరించడంలో మనం వెనుకబడకూడదని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ యోగాను చేరువ చేసే లక్ష్యంతో వచ్చే ఆదివారం జూలపల్లిలో రెండవ శిక్షణ బ్యాచ్ ప్రారంభమవుతుందని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పెద్దపల్లి మున్సిపల్‌పై వికసించనున్న కమలం

మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి

బిజెపిలో పలువురు బి ఆర్ ఎస్ నేతల చేరిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఈసారి జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పెద్దపల్లి మున్సిపల్‌లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. బిజెపి నాయకులు బెజ్జంకి దిలీప్ కుమార్, అడిచెర్ల స్వతంత్ర కుమార్ ఆధ్వర్యంలో 9వ వార్డుకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు బొల్లం అనిల్, బొల్లం భూమేందర్ వారి అనుచరులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి సమక్షంలో వారు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం గుజ్జుల మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ సుపరిపాలన, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదం అందిస్తున్న ఫలాల కారణంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధి కేవలం




బీజేపీతోనే సాధ్యమని ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, జంగ చక్రదర్ రెడ్డి, పర్ష సమ్మయ్య, శివంగారి సతీష్, మోలుగురి రాజవీరు, మోర మనోహర్, కాసనగొట్టు విజయ్, కోడాడి భాస్కర్, పిట్ట వినయ్, కుక్క వంశీ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిలకడలేని ప్రజా ప్రతినిధి

***-శుక్రవారం బిజెపి,శనివారం కాంగ్రెస్ పార్టీ....!***

***-ఆదివారం మళ్లీ బిజెపి పార్టీలోకి....!***

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 25:



బయ్యారం మండలంలో నామల పాడు పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఐదో వార్డు సభ్యులు చీమల కృష్ణ శుక్రవారం బిజెపి పార్టీ మండల కార్యదర్శులు ఊకే రాంమూర్తి, తుమ్మల శ్రీనివాస్ సమక్షంలో బీజేపీ చేరారు. శనివారం రోజున జారే సాగర్, ఎల్లబోయిన జంపన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆదివారం మళ్లీ స్వంత పార్టీ బిజెపిలో చేరినట్లు బీజేపీ మండల కార్యదర్శులు, తుమ్మల శ్రీనివాస్,ఊకే రాంమూర్తి మీడియాకు తెలిపారు.మూడు రోజుల్లో రెండు పార్టీలలో చేరడంతో ఈ ప్రజా ప్రతినిధి కి నిలకడ లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు..రేపు మళ్ళీ ఏ పార్టీలో చేరుతాడో అని ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో అడపు జై, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబిఎన్,వెంకటకృష్ణ దిష్టిబొమ్మ దగ్ధం

మహబూబాబాద్ టౌన్,జనవరి 25,ప్రభాత వార్త:

తెలంగాణ ఉద్యమ సమయం నుండీ నేటి వరకు తెలంగాణ రాష్ట్రం మీద ,బి ఆర్ ఎస్ పార్టీపైన ఆంధ్రజ్యోతి ,ఏబి ఎన్ చానళ్ళు విషము కక్కుతూనే ఉన్నాయని తెలంగాణ ఉద్యమకారుడు రవి కుమార్ అన్నారు. దానిలో భాగంగానే గత రెండు రోజుల క్రితం ఫోన్ ట్యాపింగ్ అంశంలో కేటీఆర్ విచారణపై సమగ్ర వాస్తవాలు లైవ్ డెబిట్ లో ఏ బి ఎన్ ఛానల్ లో ప్రజల ముందు ఉంచుతున్న క్రమంలో ఏ బి ఎన్ ప్రతినిధి వెంకట కృష్ణ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవిందర్ రావు ని ఎలాగైనా అడ్డుకోవాలని లైవ్ నుండీ పంపాలని ఏదో కుంటి సాకుతో గేట్ అవుట్ మై డెబిట్ అంటూ తనకున్న ఆక్రోశాన్ని చాటుకున్నాడు. దింతో గత రెండు రోజుల నుండీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ రవిందర్ రావు కి మద్దతుగా ఆంధ్ర ఛానల్ కి వ్యతిరేకంగా ఆనేక నిరసనలు జరిగాయి .దానిలో భాగంగానే నేడు మహబూబాబాద్ లోని కోర్టు సెంటర్లో నాటి తెలంగాణ ఉద్యమకారులు ,బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఏ బి ఎన్ ,వెంకటకృష్ణ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఎమ్మెల్సీ రవిందర్ రావు కి ఏ బి ఎన్ ఛానల్ ప్రతినిధులు క్షమాపన చెప్పాలని లేదంటే ఇక ఊరుకునేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### తల్లిదండ్రులు మందలించడంతో యువకుడి ఆత్మహత్యాయత్నం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి గ్రామంలో 18 సంవత్సరాల వయస్సు గల యువకుడి ఆత్మహత్యాయత్నం వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం రుద్రంగి గ్రామానికి చెందిన పల్లపు రాజు 18 సంవత్సరాల వయసు తండ్రి పల్లపు జయరాం తల్లి పల్లపు మంగమ్మ, సెల్ఫోన్లో గేమ్స్ ఆడకూడదు అని తల్లి మంద లించడంతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిం చాడు. స్థాని కులు 108 సమాచారం అందిం చడంతో సమాచారం అందుకున్న 108 సిబ్బంది. ఈఎంటి మలావత్ గణేష్ నాయక్, పైలెట్ నవీన్లు ఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందిస్తూ వేములవాడ ఏరియా హాస్పిటల్ తరలించారు.

### అనారోగ్యంతో అర్చకుడి మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని బొంకూర్, వెనుగుమట్ల శివారులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చుకుడిగా సేవలందిస్తున్న జగన్నాథం లక్ష్మినర్సయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి జగిత్యాలోని ఆసుపత్రిలో మృతి చెందారు.శనివారం స్వగ్రామం బొంకూర్ లో అంత్యక్రియలు నిర్వహించారు.నాలుగు దశా బ్దాలుగా ఆలయం లో ప్రధాన అర్చుకుడిగా స్వామి వారి పూజలు చేస్తూ సేవలందిస్తున్నారు.అర్చకత్వం లో చుట్టూ ప్రక్కల ప్రజల మన్ననలు పొందిన ఆయన అనారోగ్యంతో మృతి చెందటంతో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఆయన మృతి పట్ల ఆలయ కమిటీ సభ్యులు,రెండు గ్రామాల ప్రజా ప్రతినిధులు ,గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రజా పాలనలో పెద్దపల్లి ప్రగతి ప్రస్థానం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

రూ.16.80 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గత పదేళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో అభి!!వద్ధికి నోచుకోని పెద్దపల్లి రెండేళ్ల ప్రజా పాలనలో ప్రగతి ప్రస్థానం మొదలై పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని 7వ వార్డులో రూ.1.01 కోట్లు, 10వ వార్డులో రూ.3.24 కోట్లు, 13వ వార్డులో రూ.76.14 లక్షలు, 17వ వార్డులో రూ.1.01 కోట్లు, 18వ వార్డులో రూ.1.31 కోట్లు, 21వ వార్డులో రూ.1.46 కోట్లు, 22వ వార్డులో రూ.76.44 లక్షలు, 23వ వార్డులో రూ.90.52 లక్షలు, 24వ వార్డులో రూ.80.49 లక్షలు, 28వ వార్డులో రూ.1కోటి, 29వ వార్డులో రూ.76.10 లక్షలు, 36వ వార్డులో రూ.64.95 లక్షలు 17, 19, 22, 21 వార్డులను కలుపుకొని బిటి రోడ్ల నిర్మాణం కోసం రూ.3.12 కోట్ల అభి!!వద్ధి పనులకు ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవ శకానికి నాంది పలుకుతూ పెద్దపల్లి నలు దిశలా ప్రగతిని విస్తరిస్తున్నామని అన్నారు. ఈ సారి జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కూడా కాంగ్రెస్‌కు మున్సిపల్ పీఠాన్ని కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఘనంగా రథ సప్తమి వేడుకలు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బిర్నంది నరసింహచారి ఆధ్వర్యంలో ఉదయం ఆలయంలో స్వామివారి కి ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు చేపట్టారు. అనంతరం స్వామివారిని సూర్యప్రభ వాహనంపై పురవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. రథసప్తమి సందర్భంగా పట్టణానికి చెందిన బచ్చు శ్రీనివాస్ రమాదేవి దంపతులు కైంకర్య దాతలుగా వ్యవహరించగా, ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయ్, చిట్యాల పద్మ, ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన పట్టణ నాయకులు



**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణానికి చెందిన యువకులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోరుట్ల ఎమ్మెల్యే కార్యాలయంలో కోరుట్ల పట్టణ 7వ వార్డుకు చెందిన అంబోతు యశ్వంత్, 14 వ వార్డుకు చెందిన సజావొద్దీన్ లతో పాటు 25 మంది బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, గంగ్ర శిల్పారావు లతోపాటు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీచైతన్య వీడ్కోలు హంగామా




**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

పట్టణంలోని జియస్ గార్డెన్ లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల వీడ్కోలు సమావేశం హుషారుగా సాగింది. విద్యార్థులు ఆటపాటలతో హోరేంతించారు. పిల్లల నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సెకండ్ ఇయర్ విద్యార్థులు కళాశాల తో వారి అనుభవాలు పంచుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండాలని, మంచి గా చదివి ఉన్నత స్థాయికి రావాలని సూచించారు. మోటివేటర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు ఎలా ప్రిపేర్ కావాలని, పరీక్ష లకు ముందు మనో ధైర్యం తో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండంట్ నలువాల శేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేత, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## కొండగట్టు అర్చకుల పై ఈవో చేసిన వ్యాఖ్యలు సరికావు



**కోరుట్ల, ప్రభాతవార్త :**

ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన కొండగట్టు దేవాలయ అర్చకులను దేవాలయ ఈవో చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని కోరుట్ల మండల దూప దీప నైవేద్య సంఘ అధ్యక్షులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, గౌరవ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ కుమారాచార్య ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం దైవ ఆరాధలో ఉండే అర్చకులు దేవుని సేవలోనే ఉంటారని వారికి బయట విషయాలపై ఎటువంటి సంబంధం ఉండదని అధికారులు ఆదేశిస్తేనే అర్చకులు పని చేస్తారని, అర్చకులను ఆలయ ఈవో శ్రీకాంత్ అధికార బలంతో అనుచిత వ్యాఖ్యలు పద్ధతి కాదన్నారు. ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని దూప దీప నైవేద్య సంఘం అర్చకులకు సంఘీభావం తెలుపుతుందని ఈవో తో అర్చకులకి క్షమాపణ చెప్పించాలని లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు మరిగంటి శ్రీవత్సవ, ముప్పవరం చక్ర పాణి, ఫణింద్ర శర్మ,సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పైడిమడుగులో వారసంత ప్రారంభం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

మండలంలోని పైడిమడుగు గ్రామంలో ఆదివారం వారసంత ప్రారంభించారు. గతంలో ఎప్పుడు లేనటువంటి వారసంతను గ్రామస్తుల సహకారంతో సర్పంచ్ బడుగు భూమేశ్వర్ ప్రారంభించారు. ప్రతి ఆదివారం వారసంత నిర్వహిస్తామని ఈ వారసంతలో కూరగాయలు ఇతర వ్యాపార, వాణిజ్య సముదాయాలలో తక్కువ రేటుకు అమ్మకాలు ఉంటాయని, రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్లి కూరగాయలు ఇతర వస్తువులను అమ్మడం కోసం కాకుండా స్వగ్రామంలో అందిస్తే వారికి గిట్టుబాటు అవుతుందన్నారు. ఈ వార సంత తో ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. వారసంత నిర్వహించే షాపు యజమానులు గ్రామానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులమ్మ దేవాలయ అధ్యక్షుడుగా నాగరాజు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలోని అతి పురాతన స్వయంభూ నాగులమ్మ దేవాలయ అధ్యక్షులు గా ఉప్పరపెల్లి నాగరాజు, కోశాధికారిగా కుంట రామకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామనన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి గంగజల, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ జక్కుల మల్లేశం,నర్సా రెడ్డి, సాగర్, శేఖర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



**మేడిపల్లి, ప్రభాతవార్త:**

మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో వంగరి రాంమోహన్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. ఉత్కంఠభరితమైన పోరాటాలతో సాగిన ఈ టోర్నమెంట్‌లో ఆదర్శ టీమ్ అద్భుతమైన ఆటతీరుతో విజేతగా నిలిచి ట్రోఫీని దక్కించుకుంది. చివరి వరకు గట్టిగా పోరాడిన పవర్ పాంథర్ టీమ్ రన్నర్ అప్‌గా నిలిచి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు, వంగరి రాంమోహన్ తమ్ముళ్లు కృష్ణ, వినాయక్ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రతిభను వెలికి తీయడమే ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విజేతగా నిలిచిన ఆదర్శ టీమ్‌కు, రన్నర్‌అప్‌గా నిలిచిన పవర్ పాంథర్ టీమ్‌కు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేసి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో ఆదివారం 1998-99 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. దాదాపు పావు శతాబ్దం తర్వాత మళ్లీ కలుసుకున్న పాత స్నేహితులు పాఠశాల జ్ఞాపకాలను పంచుకున్నారు. స్నేహబంధాల విలువను గుర్తుచేసుకొని, వ్యక్తిగత జీవితాల్లో ఎంత ఎదిగినా, పాఠశాల జీవితం ఇచ్చిన అనుబంధం ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఆత్మీయత, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ సమ్మేళనం భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని సంకల్పించుకున్నారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగ ప్రజాప్రతినిధులకు సన్మానం



**భీమారం, ప్రభాతవార్త:**

భీమారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మాదిగ ప్రజాప్రతినిధులకు మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని మాదిగ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సత్కరించి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సంఘ సభ్యులు ప్రజాప్రతినిధులకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలను బహుమతిగా అందజేసి, వారి సేవాభావాన్ని ప్రశంసించారు. సమాజ అభివృద్ధికి, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల మాదిగ సంఘం అధ్యక్షుడు జగన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిలివేరి వెంకటేష్ లతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణికి కొత్త గనులు కేటాయించాలి

**47 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఏఐటీయూసీ వినతి**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ భవిష్యత్తును కాపాడాలంటే కొత్త గనులను సింగరేణికే కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 47 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే ఇప్పించాలని ఏఐటీయూసీ గుర్తింపు సంఘం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లింది.ఆదివారం కొత్తగూడెం పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రికి ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వినతి పత్రం సమర్పించారు. సింగరేణి గుర్తింపు సంఘాలు, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్న 'యూనియన్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఇంటరాక్షన్' కార్యక్రమంలో ఈ అంశాలను వివరించారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ, సింగరేణికి కొత్త మైన్స్ కేటాయించకపోవడంతో సంస్థ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 47 వేల కోట్ల రూపాయలు ఆలస్యం కావడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని తెలిపారు.సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న ఆదాయపు పన్ను సమస్యను ప్రస్తావించిన ఆయన, పర్క్స్‌పై ఆదాయపు పన్ను రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, గెలిచిన యూనియన్లకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా వ్యవస్థ ఉండాలని సూచించారు.శాశ్వత సీఎండీ లేకపోవడం వల్ల కీలక నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి నెలకొందని, కార్మికులకు ఉపయోగపడే సర్క్యులర్లు కూడా జారీ చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిని కాపాడుకోవాలంటే కొత్త బ్లాకులను సింగరేణికే కేటాయించాలని కోరారు.కేంద్ర పరిధిలో ఉన్న కోయగూడెం-3, సత్తుపల్లి-3, పీకేసీ-2






డిప్‌సైడ్ బ్లాక్, తాడిచర్ల-2, ఇల్లందు ఎక్స్‌టెన్షన్ ఓసీ, ఒడిశాలోని నైనిలో బొగ్గు రవాణాకు రైల్వే సైడింగ్ ఏర్పాటు వంటి అంశాలను వినతి పత్రంలో పొందుపరిచారు.అలాగే ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, గ్రాట్యుటీ పరిమితిని 20 లక్షలకు పెంచి 2016 జూలై నుంచి అమలు చేయాలని, అధికారులకు అమలు చేస్తున్న విధంగానే కార్మికులకు 25 లక్షల గ్రాట్యుటీని 2025 అక్టోబర్ నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్కువ పెన్షన్ పొందుతున్న వారికి కనీసం 10 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మిర్యాల రంగయ్య, కే సారయ్య, వైవీ రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే వీరభద్రం, వంగ వెంకట్, రాంగోపాల్, రంగు శ్రీను, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బంది సేవలు ఎనలేనివి

ముత్తారం, ప్రభాతవార్త:



గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ సిబ్బంది సేవలు ఎనలేనివని ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్‌రావు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ముత్తారం గ్రామపంచాయతీలో విధుల్లో ఉన్న మల్టీపర్పస్ వర్కర్స్ కు ఆయన ఆదివారం నూతన దుస్తులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు ఉన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:




విద్యార్థులకు క్రీడ దుస్తులను అందజేసినట్లు సర్పంచ్ అప్పల నాగభూషణం తెలిపారు. మండలంలోని నాగారం గ్రామం జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిఎం గ్రూప్ ఆఫ్ కంపెనీ ఎండి సింగం ప్రసాద్ సౌజన్యంతో విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దేశెట్టి మల్లేశం, ఉప సర్పంచ్ కీర్తన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులున్నారు.

# సింగరేణి ఆర్జీ 3, ఎఎల్‌పిలో ఉత్తమ ఉద్యోగులు వీరే

రామగిరి, ప్రభాతవార్త:



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు ఆయా ఏరియాల జీఎంలు సుంకర మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్జీ 3 ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా ఓసి 1లో ప్రాజెక్ట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎ.ఉదయ భాస్కర్, ఉత్తమ సింగరేణియన్‌గా ఓసి 1లో హెడ్ ఓవర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.సాంబయ్య, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఉత్తమ అధికారిగా డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న పెండ్యాల వేణు, ఉత్తమ సింగరేణియన్‌గా ఎస్ డి ఎల్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.ఓదెలు ఎంపికయ్యారని తెలిపారు. వీరిని కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో జరిగే ప్రధాన వేడుకల్లో సంస్థ చైర్మన్ సన్మానిస్తారని పేర్కొన్నారు. ఉత్తమ ఉద్యోగులుగా ఆర్జీ 3 నుంచి మామిడి సాంబయ్య, నాయిని రవి, బి.రామచంద్రం, షేక్ పాషా, బొల్లం శ్రీనివాస్, అడ్రియాల ప్రాజెక్ట్ నుంచి డి.రామమూర్తి, ఎం.వెంకటసాయి ఎంపికయ్యారని తెలిపారు. వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న ఏరియా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రమాదాలతో కుటుంబాలు రోడ్డున పడొద్దు

**-ఎస్సై ప్రశాంత్ రెడ్డి**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడద్దని ఎస్సై ప్రశాంత్ రెడ్డి సూచించారు. ఆదివారం మండలంలోని ధర్మారం గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అరైవ్, అలైవ్ కార్యక్రమం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. మైనర్లకు వాహనాలను ఇస్తే, ఇచ్చిన వారిపై, వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.రోడ్డుమీద వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. వాహనదారుడు నిర్లక్ష్యం కొన్ని కుటుంబాలను రోడ్డున పడేసే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్సై ప్రశాంత్ రెడ్డి కోరారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## తేలుకుంట లో దేవాలయాల కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడిగా ఎల్లంకి రాజయ్య**

**-దేవాలయాల నిర్వహణ, అభివృద్ధి కోసం కమిటీ**

జూలపల్లి,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో ఆదివారం నూతన దేవాలయాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజల సమక్షంలో కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. దేవాలయాల నిర్వహణ, అభివృద్ధి కోసం ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం వివరాలు.గౌరవ అధ్యక్షులు నాంపల్లి స్వామిఅధ్యక్షులు ఎల్లంకి రాజయ్యఉపాధ్యక్షులు మరిపెల్లి సదయ్యప్రధాన కార్యదర్శి అడ్డగుంట పరశరాములు గౌడ్‌కార్యదర్శి బండి రాములుక్యాషియర్ కోడూరి చంద్రమోళికమిటీ సభ్యులుకమిటీ సభ్యులుగా శ్రీరాముల అంజయ్య,మారం సుభాష్,తీగల అంజయ్య,మల్లారపు శ్రీనివాస్,దాసం రవి,బొద్దుపల్లి లక్ష్మీనారాయణ,అడ్డగుంట నరసయ్య గౌడ్,కోడూరి ప్రవీణ్ గౌడ్,బత్తిని లక్ష్మీనారాయణ గౌడ్,బొద్దుల నారాయణ,కోటగిరి లచ్చయ్య,కట్ల కనకయ్య,మడ్డి శ్రీనివాస్ గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**అభివృద్ధికి కృషి చేస్తాం**

ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని, గ్రామ దైవ కార్యాల నిర్వహణలోనూ, ఆలయాల అభివృద్ధిలోనూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి25,ప్రభాతవార్త:

16వ జాతీయ ఓటరు దినోత్సవం2026 వేడుకలు ఆదివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, సీనియర్, యువ, ఓటర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది, అందరితో కలిసి ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నా భారతదేశం, నా ఓటు, భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు అనే నినాదంతో కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరితో కలిసిఓటరు ప్రతిజ్ఞ చేశారు.అంతకుముందు ఓటు హక్కు వినియోగం నమోదు తదితర ప్రభుత్వం సూచించిన అంశాలపై, స్వయం సహాయక బృందాలు మహిళా సభ్యులు రంగోలి కార్యక్రమం నిర్వహించారు.

## బయ్యారం మండల వ్యవసాయ కార్యాలయం రైతు వేదికలోకి మార్పు

**-మండల వ్యవసాయ అధికారి కే.రాజు**

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 25:

బయ్యారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా ఉన్న మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల ఈ పాత కార్యాలయాన్ని రికార్డులను భద్ర పరచుటకు ఉపయోగించనున్నామని,ప్రస్తుత మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని రైతు వేదికలోకి మార్చడం జరిగిందని వ్యవసాయ అధికారి కే. రాజు ఒక ప్రకటనలో తెలిపారు.కొత్త ప్రాంగణంలో సిబ్బంది, రైతులకు కూర్చునే విధంగా అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# ప్రజాసేవలో నేను సైతం..!

ప్రజా సేవకు పరమార్థంగా మారిన ప్రసాద్ గౌడ్.

స్వగ్రామానికి తన వంతుగా చేయూత.



**మల్లాపూర్,ప్రభాతవార్త:** తాను పుట్టి పెరిగిన స్వగ్రామంపై ఎక్కడ ఉన్న తన వంతుగా,తన గ్రామం పై మమకారంతో విస్తృతంగా ప్రజలకు సేవలందిస్తూ.. పరమార్థంగా ప్రసాద్ గౌడ్ ఆదర్శంగా నిలిచాడు.వివరాల్లోకి వెళితే..మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ముద్దం రాజేంద్ర ప్రసాద్ గౌడ్ వ్యాపార రిత్య మెట్పల్లి పట్టణంలో స్థిరపడి,ఒ ప్రముఖ వ్యాపారవేత్తగా మారాడు.పుట్టిన స్వగ్రామానికి సేవ చేయాలన్న ప్రధాన దృక్పథంతో తన స్నేహితులతో కలిసి గత 20 సంవత్సరాలుగా మల్లాపూర్ మండల కేంద్రం లో మెట్పల్లి లయన్స్ క్లబ్ సహకారంతో మండలంలో వృద్ధులకు సుమారు 300 మందికి కంటి ఆపరేషన్లు,విద్యార్థులకు క్రీడా సామాగ్రి,గ్రామం నుండి పాఠశాలకు ఆలయాలకు తన వంతుగా సహకారం అందించారు.అలాగే గ్రామం లో విద్యాభివృద్ధికి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడంతో పాటు, పాఠశాల అభివృద్ధికి బాసటగా నిలుస్తున్నాడు. తన కుటుంబ సభ్యులైన తండ్రి ముద్దం చంద్రయ్య గౌడ్,అన్న ముద్దం శ్రీనివాస్ గౌడ్,ముద్దం సూర్య ప్రకాష్ గౌడ్ ల జ్ఞాపకార్థం గ్రామంలోని లయన్స్ క్లబ్ కు నాలుగు బాడీ ఫ్రీజర్లను అందజేశారు.ఏదేమైనప్పటికీ ప్రస్తుత పరిస్థితులు పుట్టిన గ్రామానికి సేవలు అందించడం అరుదుగా కనిపిస్తున్న ఈ రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రసాద్ గౌడ్ ను ప్రజలు అభినందిస్తున్నారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం,స్వామివారి పల్లకి, తలుపులు,శ్రీ దుర్గా దేవి ఆలయానికి,శ్రీ కనక సోమేశ్వర స్వామికి ఆయన వంతు సహకారం చేశారు.



ప్రజా సేవ కు సిద్ధం..
ముద్ద రాజేంద్రప్రసాద్ గౌడ్.

మండలంలో నెలకొన్న పలు సమస్యలు గ్రామ పెద్దమనుషులు నా దృష్టికి తీసుకురాగా.. బాడీ ఫ్రీజర్లు, కంటి ఆపరేషన్లు, దేవాలయాలకు మైక్ సెట్ లు అందజేశాను. గ్రామానికి, ప్రజలకు మరింత సేవ చేయడానికి ముందున్నానని ప్రసాద్ గౌడ్ అన్నారు.



లింగ దాస్, ఆదర్శ యూత్ సభ్యుడు.

మల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రముఖ వ్యాపారవేత్తలు,ఇతర దేశాల్లో ఉన్నవారు మల్లాపూర్ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని, అలాగే మరొక వైకుంఠం ట్రాక్టర్ ఏర్పాటు చేయాలని కోరారు.

# బిఆర్ఎస్ ప్రజల పార్టీ పని చేసే పార్టీ

మెటుపల్లి లో బిఆర్ఎస్‌లో చేరికలు.

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీపని చేసే పార్టీ అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్నంలోని 12వ వార్డుకు చెందిన సుద్దాల హరిక-రాజేశ్వర్ గౌడ్ తమ అనుచరులు సుమారు 120 మందితో కలిసి ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా.. వారికి ఎమ్మెల్యే సంజయ్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అపూర్వమైన ప్రగతి సాధించిందని పేర్కొన్నారు.రైతు సంక్షేమం కోసం రైతుబంధు,రైతుబీమా, పేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇళ్లు,మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మగౌరవం, స్వాభిమానం కాపాడిన



ఏకైక పార్టీ అని అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, మెట్‌పల్లి పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని కార్యకర్తలు, ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# వంజరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని రాజేశ్వరరావు పేట గ్రామంలో రాష్ట్ర వంజరి సంఘం క్యాలెండర్ ను వంజరి సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మెల శంకర్ స్థానిక వంజరి సంఘం నాయకులతో కలిసి ఆదివారం ఆవిష్క రించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నల్ల విట్టల్, సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు నవోత్ రాజేందర్, నాయకులు లవంగ రాజశేఖర్,లక్ష్మీపతి, గ్రామ వంజరి సంఘ సభ్యులు బలరాం,పరమేశ్వర్,గోపాల్, లక్ష్మీరాజం,రాజేశ్వర్,తేజ, పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

మల్లాపూర్,ప్రభాతవార్త:




మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జనవరి 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవంను జరుపుకుంటారు అని,ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, నాయకులు ఏనుగు వెంకటరెడ్డి, రాజం, వంశీ,అంగన్వాడీ కార్యకర్తలు ఇందిర, గంగా భవాని,నరేష్, రాకేష్, వంశీ, ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్పల్లి పట్టణంలోని హోల్‌సేల్, రిటైల్ డిస్ట్రిబ్యూటర్లు, కిరాణా వ్యాపారస్తుల ఆత్మీయ సమ్మేళనం కమ్మర్పల్లి పాటి హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చిన్నాపెద్దా అనే తేడా లేకుండా వ్యాపారస్తు లందరూ ఏకమై, కలిసికట్టుగా నాణ్యమైన వస్తువులను విక్రయిస్తూ ప్రజలకు లాభం చేకూర్చడం, నిజాయితీగా వ్యాపారం చేయడం, పరస్పర సౌహార్దంతో ముందుకు సాగడం అనే సంకల్పంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి హోల్‌సేల్ వ్యాపార సంఘం, రిటైల్ వ్యాపార సంఘం, వాసవి కిరాణా అసోసియేషన్‌తో పాటు ఇతర వ్యాపార సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అలాగే మెట్పల్లి డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతుల సంతోష్, చిలుమంతుల మహేష్, జొన్న శ్రీనివాస్, కంటాల రమణయ్య, చాద సురేష్, కోట కిషన్, దొంతుల సాంబమూర్తి, అయిత శ్రీనివాస్ హోల్ సేల్ రిటైల్ ఏజెన్సీ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సభ్యులు క్రీడలు, పాటలతో ఆనందంగా గడిపి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.



# మేడారం జాతరలో ఏఐ సాంకేతిక భద్రతా ఏర్పాట్లు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

మేడారం మహా జాతర సందర్భంగా భక్తుల భద్రత, సురక్ష, జనసమూహ నియంత్రణకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. టీజీ-క్వెస్ట్ ప్రాజెక్ట్ పరిధిలో ఏఐ ఆధారిత డ్రోన్ నిఘా, జనగణన, ముఖ గుర్తింపు వ్యవస్థలను మేడారం ఆలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో అమలు చేశారు.ఆలయంలోకి వచ్చే, బయటకు వెళ్లే భక్తుల సంఖ్యను రియల్ టైమ్‌లో పర్యవేక్షించేందుకు పీటీజెడ్ కెమెరాల ద్వారా ఏఐ ఆధారిత జనగణన వ్యవస్థను వినియోగిస్తున్నారు. దీని ద్వారా జనసాంద్రతను నిరంతరం గమనిస్తూ అధిక రద్దీని నివారించే చర్యలు తీసుకుంటున్నారు.అవసరమైన సమయంలో పోలీస్,పరిపాలనా యంత్రాంగం తక్షణమే స్పందించేలా ఏర్పాట్లు చేశారు.అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ముఖ గుర్తింపు వ్యవస్థను ఏర్పాటు చేసి, గుర్తింపు పొందిన నేరస్తులను గుర్తించడం, అనుమానాస్పద కదలికలను పర్యవేక్షించడం ద్వారా ముందస్తు నేర నిరోధక చర్యలను బలోపేతం చేశారు.తప్పిపోయే ఘటనలను నివారించేందుకు క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రిస్ట్‌బ్యాండ్ విధానాన్ని ఈ నెల 26 నుంచి అమలు చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులను వేగంగా గుర్తించే లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా 11 ప్రధాన రవాణా కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన ఆధ్యాత్మిక సమాగమాల్లో ఒకటైన మేడారం జాతరలో భక్తులకు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# పోచమ్మ తల్లికి చలి బోనాల మొక్కులు

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని మూడో వార్డు ఇంద్ర నగర్ లో ఆదివారం గల పోచమ్మ తల్లి దేవాలయంలో ఉదయం నుండే మహిళ భక్తులు పోచమ్మ తల్లికి చలి బోనాల మొక్కులు సమర్పించుకున్నారు. మెట్ పల్లి పట్టణంలోనే ఈ పోచమ్మ తల్లి దేవాలయం ప్రత్యేక చరిత్ర గల దేవాలయం, సంవత్సరంలో రెండు సార్లు వచ్చే ఈ బోనాల పండగ తర్వాతనే అన్ని శుభకార్యాలను భక్తులు వాళ్ళ ఇళ్లల్లో జరుపుకోవడం మన మెట్పల్లి పట్టణ ప్రజల ఒక ఆనవాయితీగా ఉంటుంది.ఈ పోచమ్మ తల్లి బోనాల ప్రత్యేకత ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు బాల బాలికలు బోనాల వేడుకను సంబరంగా జరుపుకున్నారు.

## ఇంచార్జి కలెక్టర్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు. గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా పనిచేసిన సమయంలో, ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మై ఇండియా.. మై ఓట్ అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం వేడుకలు నిర్వహించి,




ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఈఓ సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జిల్లా అధికారులు, యంత్రాంగం శుభాకాంక్షలు తెలియజేశారు.

## అవినీతికి అడ్డుకట్ట పడుతుందనే ఖివిబిజి రాంజీఖి చట్టంపై కాంగ్రెస్ అక్కసు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

నూతన వి బి జి రాంజీ చట్టంతో కాంగ్రెస్ పాలకుల కమీషన్ల దందాకు కేంద్రం చెక్ పెట్టిందని, విబిజి రాంజీ చట్టంపై ఆ పార్టీ నేతలు విషం గక్కుతున్నారు అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీ మ్నరసయ్య నిప్పులు చెరిగారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో నూతన చట్టం పై ఆదివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాట్లాడుతూ డిజిటల్ హాజరు జియో ట్యాగింగ్‌తో కూలీల సొమ్ము నేరుగా వారి ఖాతాల్లోకే చేరుతోందని మధ్యలో నొక్కేయడానికి వీల్లేకపోవడంతోనే కాంగ్రెస్ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఖిదివాలాకోరుఖి రాజకీయాలు చేస్తోందని అన్నారు. పనిదినాలను 125 రోజులకు పెంచడమే కాకుండా, పని కల్పించలేకపోతే నష్టపరిహారం చెల్లించాలనే నిబంధన కూలీలకు వరప్రదయనిగా ఉన్నదని



ఆయన పేర్కొన్నారు. 80 శాతం అదనపు బడ్జెట్‌తో గ్రామాల రూపురేఖలు మార్చేందుకు మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని గ్రామాల్లో గిడ్డంగులు, రోడ్లు, ఆసుపత్రుల నిర్మాణంతో గ్రామాలు వికసించడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదా అని ఆయన ప్రశ్నించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి శంకర్, మట్ట వెంకటేశ్వర రెడ్డి ,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి పల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి మ్మ అన్నాడి జలపతి రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు మరియు కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రెడ్డి సంక్షేమం కోసం పాటుపడాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

సంఘ సభ్యుల ఐకమత్యమే పురోభివృద్ధి సూచిక అని జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రాజరాజేశ్వర కళ్యాణ మండపంలోమండల శాఖ అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి అధ్యక్షతన ఆదివారం ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానం కార్యక్రమంలోఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో నిర్ణయాత్మక శక్తిగా రెడ్డిలు ఎదగాలన్నారు. ఇటీవల ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ



ఫ్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంఎస్ అధ్యక్షురాలు కట్ట సౌమ్య, రెడ్డి సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో జాతీయ ఓటరు దినోత్సవం



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని ఆయా గ్రామాల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఆదివారం అధికారులు ఘనంగా నిర్వహించారు. నా దేశం నా ఓటు అనే నినాదముతోయువత పారదర్శకంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నూతన సర్పంచులు సూచించారు. అనంతరం ఓటర్లతో బూతు స్థాయి అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సీనియర్ సిటిజన్ లను శాలువతో సత్కరించారు.

## బి టి ఆర్ ఫౌండేషన్ కు పురస్కారం



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం లభించింది. ఆదివారం వరంగల్ లో తెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోతిరుపతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. మండలములోని నర్సక్కపేట గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు ఇంకా ప్రజలకు అందించడానికి ముందుంటానన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 25 ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని స్థానిక సంస్థల, రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుండి పట్టణ పుర విధులగుండా ర్యాలీ నిర్వహించారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని , ర్యాలీ లో జిల్లా అధికారులు, సీనియర్ సిటిజన్స్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కునువినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధంతో ఓటర్లు తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించినందున, ఈ హక్కును ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఔన్నత్యం గురించి యువత ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనిపిలుపునిచ్చారు

# సిరిసిల్ల వార్త



## సిరిసిల్ల ఆర్డీఓకు అవార్డు



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**

సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా సేవలు అందించిన ఆర్డీఓ సీహెచ్ వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం సీఈఓ సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని నుంచి ..బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిర్ణయం పై ఆగ్రహం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును తొలగిస్తూ తీసుకున్న నిర్ణయం పై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారము గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సముద్రంగాపూర్ గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ హక్కును కాలరాస్తూ గ్రామపంచాయతీలకు రాజ్యాంగ బద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకువచ్చిన వికసిద్భారత్ గ్యారెంటీ చట్టం గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం తీవ్ర ప్రమాదకరమైందని కాంగ్రెస్ పార్టీ దాన్ని వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండేదని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని నోటిపై చేసి బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలంతా చట్టాన్ని వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు, మాజీ సర్పంచ్ లు అక్కపల్లి బాలయ్య, నిమ్మల తిరుపతి గౌడ్, నాయకులు చింతల రవి లతోపాటు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే ధ్యేయం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

గ్రామ ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకే ముఖ్య ఉద్దేశంగా పని చేస్తానని గ్రామ ఉప సర్పంచ్ నాగరాజు శర్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోగంగాధర క్షేత్ర వ్యవస్థాపకుడు కీర్తిశేషులు మూగు దామోదర శర్మ జ్ఞాపకార్థం మంచినీటి క్యాన్లను ఆదివారం ఉచితంగా అందించారు. గాంధీ విగ్రహం వద్ద మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మరో మూడు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోగంగాధర క్షేత్ర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకే పెద్దపల్లి మున్సిపల్ పీఠం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు
- కాంగ్రెస్‌లోకి వలసల జోరుహస్తం
- తీర్థం పుచ్చుకుంటున్న విపక్ష నేతలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్‌కే పెద్దపల్లి ప్రజలు మున్సిపల్ పీఠం అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్‌లోకి వలసల జోరు పెరిగింది. విపక్ష నేతలు హస్తం తీర్థం పుచ్చుకుంటూ భారీగా చేరుతున్నారు. ఆదివారం పెద్దపల్లి మున్సిపల్‌లోని 31వ వార్డుకి చెందిన మంథని నర్సింగ్, 20వ వార్డుకు చెందిన బండి అనిల్, మంథని వెంకటేశ్వర్లు, సోహెల్, భరత్, మహేష్, సంతోష్, మహేందర్, శ్రీనివాస్, సృజన్, విజయ్, ప్రశాంత్ గౌడ్, శ్రీను, ప్రశాంత్ యాదవ్, అడప సంతోష్, బిట్టు, సంజీవ్, రాకేష్, మర్రిపెల్లి మహేందర్, గణేష్, వివేక్, వృద్వి, ప్రవీణ్ సింగ్, అరుణ్ మరియు మహేందర్, గాండ్ల సతీష్, లక్ష్మణ్, కల్పన, జ్యోతి, వసంత, అను, రమేష్, అశోక్, గౌస్, ఒదమ్మ, లక్ష్మి, శ్రవణ్, గట్టయ్య,లక్ష్మి, రమాదేవి, రాహుల్, అనూష, ప్రమీల, రాజయ్య, తిరుపతి, స్వరూప, మల్లయ్య, 25వ వార్డుకి చెందిన పలువురు ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులు 150 మందికిపైగా కాంగ్రెస్‌లో చేరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని, ప్రజా పాలనకే ప్రజలు పట్టం గట్టనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు ఉన్నారు.

## తుంగుర్‌లో ఘనంగా రథసప్తమి వేడుకలు

### సూర్యచంద్రులకు పూజలు హోమాలు

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని రథసప్తమి పురస్కరించుకొని తుంగూరు గ్రామంలో వెలిసిన శ్రీ సూర్యనారాయణ స్వామి గుట్టపై సూర్యచంద్రులకు పూజలు హోమాధి కార్యక్రమాలు నిర్వహించి రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రకృతి వరం ప్రసాదమైన కంటికి కనిపించే దేవతలు సూర్యచంద్రులు ప్రకృతి ప్రసాదించిన దైవాలు పూజించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రపంచానికి వెలుగులు పంచుతున్న సూర్యుడు లేకపోతే ప్రపంచమే లేదని దైవరూపంలోని సూర్యచంద్రులు కంటికి కనిపించే దేవతలని నిత్యం ప్రతిరోజు స్మరిస్తూ పూజించుకోవడం వలన జీవితం స్వార్ధకం అవుతుంది అని తెలిపారు. సూర్య నమస్కారాలు సూర్య పూజల వలన మంచి జ్ఞానం పెంపొంది మానవ శరీరం ఉత్తేజితం అవుతుంది అని ఆదివారం సూర్యనారాయణుడి రోజుగా పూజించుకోవడం మన సంస్కృతిలో భాగమని సంస్కృతి సంప్రదాయాలు ప్రకృతి ప్రసాదించిన దేవతలకు అనుసంధించి ఆదివారం రోజున సూర్యనారాయణ దినంగా జరుపుకుంటామని తెలిపారు. రథసప్తమిని పురస్కరించుకొని శ్రీ సూర్యనారాయణ స్వామి గుట్టపై నిర్వహించిన వేడుకలకు చుట్టుప్రక్కల గ్రామాలనుండి తుంగూరు గ్రామం నుండి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. రథసప్తమి వేడుకలలో భాగంగా స్వామివారికి హోమ కార్యక్రమాలు నిర్వహించి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమానంతరం భక్తులందరికీ అన్న ప్రసాదాలతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యనారాయణ దేవస్థానం సభ్యులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వంజరి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

### త్వరలో జగిత్యాలలో వంజరి కుల వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు: ఆరె శంకర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల వంజరి సంఘం గంజ్ రోడ్ జగిత్యాల లో ఆదివారం జరిగిన వంజరి కుల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి కుల సభ్యులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులుగా నవాతు ఆంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండేరి రాము, ఉపాధ్యక్షులుగా కొండ శ్రీనివాస్, కోశాధికారిగా నవాత్ రాజ్ కుమార్ మరియు జాయింట్ సెక్రటరీగా బడంగ్ శంకర్ గార్లు ప్రమాణ స్వీకారం చేసి నారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రెటరీ ఆరె శంకర్ గారు హాజరై నారు. ఆయన మాట్లాడుతూ త్వరలో జగిత్యాలలో వంజరి కుల వధూవరుల పరిచయ వేదిక జగిత్యాలలో ఏర్పాటు చేస్తానని, వంజరి కుల గోత్రముల గురించి వివరణ చేశారు , హైదరాబాదులోని ఉప్పల్ బాగాయాతులో నిర్మించే



వంజరి కుల కళ్యాణమండపం, వంజరి కుల విద్యార్థుల హాస్టల్ కొరకై వసతి గృహం ఏర్పాటు చేస్తున్నామని మరియు వేములవాడలో , శ్రీశైలంలో కూడా వంజరి భవన్లు నిర్మించబోతున్నామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కుల పెద్దలు అమందు లింగం, నవాతు చంద్రయ్య, కొండ రాజేశం, క్నోడెరి గంగాధర్ కోయ భీమయ్య, పాపన్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఓటు హక్కుపై విద్యార్థుల గళం

### -కొడిమ్యాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఓటర్స్ దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసే ఓటు హక్కు విలువను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఓటర్స్ దినోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు మాట్లాడుతూ విద్యార్థులే సమాజానికి మార్గదర్శకులని, తమ గ్రామాల్లో ఓటు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత యువతపై ఉందని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన మండల తహసిల్దార్ ఎం. కిరణ్ కుమార్, ఎస్ఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగమే ప్రజాస్వామ్యానికి బలమని, ప్రతి అర్హుడైన పౌరుడు ఎన్నికల్లో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. కళాశాల ఆవరణము నుంచి కొడిమ్యాల బస్టాండ్ చౌరస్తా వరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం చేపట్టి ఓటు అవగాహన నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ కొడిమ్యాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరి చేత ఓటర్స్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకల్లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్, కొడిమ్యాల ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, మండల రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలాసలో మైనార్టీ ఫంక్షన్ హాల్ నిర్మించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు వినతి




**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ పోలాస గ్రామంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ లేకపోవడం వల్ల వివాహ,ఇతర శుభ కార్యక్రమాలు నిర్వహించడం ఇబ్బందిగా మారిందని ఇంతే జామియా కమిటీ జామ్ ఏ మజీద్ పోలాస సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య ను కలిసి షాదీ ఖానా మైనారిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు ఈ

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రికను అందజేసిన సర్పంచ్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామంలోనీ శ్రీ



వెంకటేశ్వర స్వామి ఆలయ 42 వ బ్రహ్మోత్సవాల జాతరకు తాటి పల్లి సర్పంచ్,జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బొలిశెట్టి గంగారెడ్డి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్ కి ఆహ్వాన పత్రికను అందజేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. అనంతరం జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గా ఎన్నికైన బొలిశెట్టి గంగారెడ్డి ని జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ సన్మానించి వారికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోహాన్ గోపి గణేష్ తదితరులు ఉన్నారు.

## ఎంఐఎంలో భారీగా చేరికలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఎంఐఎం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి 34వ వార్డుకి చెందిన మాచర్ల శ్రీవాణి బబ్లు ఆధ్వర్యంలో 150 నుండి 200 మంది ఎంఐఎం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎంఐఎం పార్టీకీ ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం హవా సష్టిస్తుందన్నారు. పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 8 నుండి 9 స్థానాలు కైవా సం చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ సయ్యద్ ఉమేర్, మహమ్మద్ కలీం, మహమ్మద్ మోయిజుద్దీన్, అడ్వకేట్ ఇమ్రాన్, ఫరీద్, శోభి బెగ్, ఎంఐఎం నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత..

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త:</u>

తనతోపాటు చదువుకున్న బాల్యమిత్రుడు మృతి చెందడంతో చలించిపోయిన స్నేహితులు.అ కుటుంబాన్ని ఆదుకోవాలని నిశ్చయించుకొని



దృఢ సంకల్పంతో విరాళాలు సేకరించి ఆర్థిక సాయన్ని అందించారు.తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామనికి చెందిన కేతిరెడ్డి అమరవర్ధన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, 199798 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మిత్రుని కుటుంబనికి 35232 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి, ఆ కుటుంబానికి చేయూత నందించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, రాజి రెడ్డి, జీవన రెడ్డి,వెంకటేశం, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలుగనూర్ మాల సంఘం అధ్యక్షులు గా దొంత శ్రీనివాస్...

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త:</u>

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ 8 వ డివిజన్ మాల కుల సంఘం అధ్యక్షులుగా దొంత శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆ సంఘం కార్యాలయం నిర్వహించిన సమావేశంలో నూతన కంపెనీ ఎన్నుకున్నారు. ఇందులో ఉపాధ్యక్షులుగా గంజి సంజీవ్, ప్రధాన



కార్యదర్శిగా దాసం కమలాకర్, కోశాధికారిగా తాంబరాజయ్య, గౌరవ అధ్యక్షులుగా జక్కుల రవికుమార్, లీగల్ అడ్వైజర్ గా దాసం శ్రీధర్, అదనపు కార్యదర్శిగా కుంభాల లింగయ్య, కార్యవర్గ సభ్యులు కర్ర కిషన్, నక్క లక్ష మ్రణ్, జక్కుల రాజేంద్ర కుమార్, దాసం రమేష్, జక్కుల రాకేష్, కటకం అంజన్ కుమార్, దాసం లక్షీ మ్రరాజం, గుడివందల తిరుపతి, జక్కుల అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాల కులాల యునైటెడ్ ఫోరం (ఎంకేయూఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు రౌతు రవికుమార్, దాసం నాగేంద్రం,దాసం జంపయ్య, ముథామల్ల నాగభూషణం, దాసం సుధాకర్, దాసం ప్రేమ్ కుమార్, దొగ్గల నాగరాజు,కటకం సంజీవ్, కునమల్ల కనకయ్య, దాసం శ్రీకాంత్, సొల్లు శ్రీనివాస్,దొగ్గల ఆంజనేయులు,గట్టేపల్లి దీపక్ కుమార్, బందేల సిద్ధు, పాల్గొన్నారు

## ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి

### జిల్లా జడ్జి శివకుమార్

<u>కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:</u>

ప్రజాస్వామ్య దేశంలో సామాన్య పౌరుడి ఆయుధం ఓటుహక్కు అని.. ఎన్నికల వేళ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ అన్నారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటు ఎంతో కీలకమైందన్నారు. ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగా పరిడవిల్లుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఉత్తమ సేవలు అందించిన ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు, టెక్నికల్ మేనేజర్లు, బీఎల్వోలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించారు. పలువురు సీనియర్ సిటిజన్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. ర్యాలీని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్: జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ లక్షీ మ్రకిరణ్ ఈ ర్యాలీని ప్రారంభించారు.ఓటును మించి ఏది లేదు నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ర్యాలీ తీశారు. కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు, స్కౌట్, గైడ్స్ విద్యార్థులు, కలెక్టరేట్, రెవెన్యూ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డీవైఎస్ఓ శ్రీనివాస్, జిల్లా యువజన అధికారి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




## కబ్జా కోరల్లో చిక్కుకున్న చిగురుమామిడి చెరువు ?

### 17 ఎకరాలు ఉండాల్సిన చెరువు విస్తీర్ణం తగ్గుతుందా ?

<u>చిగురుమామిడి, ప్రభాత వార్త :</u>

చిగురుమామిడి మండల కేంద్రంలో ఊర చెరువు రోజు రోజుకి అన్యాక్రాంతానికి గురి అవుతుంది. ప్రభుత్వ లెక్కల ప్రకారంగా 1003 సర్వే నంబర్ గల ఈ ఊర చెరువు 17 ఎకరాలు ఉండాలి. కానీ ఇట్టి 17 ఎకరాల చెరువు విస్తీర్ణం నేడు కనీసం ఏడు ఎకరాలు కూడా కనిపించకపోవడం ఎన్నో అనుమానాలకు దారి తీస్తుంది. దాదాపు పది ఎకరాల పైచిలుకు వరకు కబ్జాకు గురి అయిందని ఆరోపణలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఇట్టి ఊర చెరువు వైశాల్యం కొలత ప్రకారంగా హద్దులు నిర్ణయించాల్సి న, నిరంతరం తనిఖీ చేయవలసిన అధికారులు, ప్రజాప్రతినిధులు మోనంగా ఉండడం వెనుక రకరకాల అనుమానాలకు తావిస్తుంది. ఇట్టి విషయంపై స్థానిక ప్రజల ను రైతులను ప్రభాతవార్త వివరణ కోరగా 17 ఎకరాలు ఉండాల్సి న చెరువు విస్తీర్ణం నేడు కనిపించడం లేదని అంటున్నారు. చెరువును రక్షి ంచవలసిన ప్రజా ప్రతినిధులే ఇతరులకు అప్పగించినట్లుగా గుసగుసలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు కలిసికట్టుగా చిగురుమామిడి ఊర చెరువు వైశాల్యాన్ని భూమిని రక్షి ంచ వలసిందిగా స్థానికులు కోరుతున్నారు. ఇలా ఎవరు పట్టించుకోకుండా వదిలేస్తే 17 ఎకరాలు కాస్త భవిష్యత్తు లో ఐదు ఎకరాల వరకు తగ్గుముఖం పట్టే అవకాశాలు నిండుగా ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చిగురుమామిడి గ్రామ సర్పంచ్ నూతన పాలకవర్గం ఇట్టి చెరువు అన్యాక్రాంతం నుండి విముక్తి చేయాలని, రెవెన్యూ అధికారుల సహకారంతో తగిన విచారణ వెంటనే చేపట్టి చిగురుమామిడి గ్రామ ఉర చెరువును కాపాడాల్సి ందిగా ప్రభాతవార్త ద్వారా చిగురుమామిడి ప్రజలు కోరుతున్నారు.

## కోర్కల్, పోతిరెడ్డిపల్లి లో సమ్మక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండలంలోని కోర్కల్, పోతిరెడ్డి పల్లి గ్రామాల్లో ఈనెల 28 నుండి జరిగే సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ను ఆదివారం ఆ గ్రామాల సర్పంచులు పూదరి రమ్యకృష్ణ అనిల్ గౌడ్, గజ్జెల మొగిలయ్య, లక్ష్మి నర్సింహ, ఆలయ కమిటీ చైర్మన్, స్వర్గీయ కర్ర గోపాల్ రెడ్డి తనయుడు కర్ర హరిన్ రెడ్డి, పరిపాటి లక్ష్మారెడ్డి లతో జాతర కమిటీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రక్కనే వాగులో స్నానాలకు నీటి సదుపాయం, మరుగు దొడ్లు, వైద్య సేవలు, విద్యుత్ సదుపాయం, కరీంనగర్, జమ్మికుంట నుండి బసు సౌకర్యం, అదే విధంగా జమ్మికుంట నుండి రైలు సౌకర్యమున్నందున భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కలు చెల్లించుకోగలరని విజ్ఞప్తి చేశారు.





## కిమ్స్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

### రక్తదానం చేసిన 50 మంది విద్యార్థులు

<u>కరీంనగర్ హెల్త్,ప్రభాత వార్త:</u>

దానం చేసిన రక్తం ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఉపయోగపడుతుందని కిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్





పెర్యాల రవీందర్ రావు అన్నారు. రవీందర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కిమ్స్ డిగ్రీ, పీజీ, హోటల్ మేనేజ్మెంట్ కళాశాలలో ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రసంగించారు. ఈ శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన 50 మంది విద్యార్థులను ఆయన అభినందించారు.కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వైస్ చైర్మన్ పెర్యాల సాకేత్ రామారావు, ప్రిన్సిపల్స్ అర్జున్ రావు, గౌతమ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొంతుపల్లి కి ఎరువుల విక్రయ కేంద్రం మంజూరు

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండలంలోని వీణవంక సింగిల్ విండో పరిధిలోని బొంతుపల్లి గ్రామానికి సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల విక్రయ కేంద్రం మంజూరైనట్లు ఆ గ్రామ సర్పంచ్ బావు సంపత్, ఉప సర్పంచ్ చదువు నర్సింహ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 లో మా గ్రామానికి విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మంజూరైందని, గత ఖరీఫ్ సీజన్ లో యూరియా కొరత ఏర్పడినప్పుడు చల్లూరు, రెడ్డిపల్లి, నర్సింగాపూర్ గ్రామాలకు వెళితే వరుసలో ఉన్నప్పటికీ యూరియా దొరకక మా గ్రామ రైతులకు దొరక వెనుతిరిగి వెళ్ళే వాళ్లమని, ఈ సమస్యను అధిగమించడానికి సంఘం ద్వారా విక్రయ మంజూరు చేయాలని పంపించగా మంజూరి కావడం జరిగిందన్నారు. దీనికి సహకరించిన హుజురాబాద్ ఏడిఏ సునీత, వ్యవసాయ అధికారి గణేష్, సిఈవో ప్రకాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో దీనికి అనుబంధంగా గోడౌన్ మంజూరీ చేయించుకుంటామని వివరించారు

## మంత్రి శ్రీధర్ బాబు ను సమ్మక్క జాతర కు ఆహ్వానించిన యుప్ టీవీ అధినేత....

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>



వీణవంక మండల కేంద్రములో మినీ మేడారం తలపించే విధంగా పాడి రామకృష్ణ రెడ్డి, పాడి ఉదయ్ నందన్ రెడ్డి ల ఆధ్వర్యములో జరిగే సమ్మక్క - సారలమ్మ జాతర 50 సంవత్సరాలు పూర్తిచేసుకొన్నందున రావాలని ఆదివారం హైదరాబాద్ మహానగరంలో రాష్ట్ర ఐటి శాఖ, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేశారు.

# మహనీయుల త్యాగాల కిర్తిపతాకం..

**"గణతంత్ర" భారతదేశం.**

**.నేడు 77రిపబ్లిక్ డే వేడుకలకు యావత్ దేశం ముస్తాబు..**

**వికసిత భారత్ అభివృద్ధికి మొక్కవోని కార్యకృషి...**

**వేళ్ళూనుతున్న లంచావినీతి .....**

**దేశ సంపదంతా సంపన్నుల పిడికిళ్లలో....**

**స్వతంత్ర దేశంలో నేటికీ తాండవిస్తున్న విస్తుగొలిపే ఆకలి కేకలు...**

*కొణిజర్ల జనవరి 25 ప్రభాత వార్త :*

దేశం పుట్టింది మొదలు స్వదేశంలో, రాజులు రాజ్యాల పాలనలో ప్రజలు సుబిక్షంగా విలసిల్లినా, అ తధనంతర పరిణామాల్లో ఏర్పడ్డ సంస్థానాలకు తోడు ఎన్నో విదేశీ దండయాత్రపోరాటాలతో అసువులు బాసిన నాటి రాజుల కాలం ముగింపుతో నవాబులు, దొరలు, గాడీల,విదేశీయుల కర్కశత్వ పాలనతో నాటి ప్రజలు నెత్తిన బానిస పొద్దు పొడవంతో,ఆకలి కేకలతో అలమటిస్తూ పీనుగలెత్తిన దుర్వ్యస్థ సమాజంపై నాటి మహనీయులు నడుం బిగించి స్వతంత్ర పోరాటమెత్తి, ప్రాణ త్యాగాలు అర్పిస్తూనే మరణమా... స్వాతంత్రమా అనే పంథాతో ముందుకు సాగి స్వతంత్ర భారత దేశాన్ని సాధించి పెట్టిన నాటి మహనీయుల పోరాట కీర్తి ఘనత అజరామమే.. అట్టి నేడు స్వేచ్ఛా వాయువులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు సారథ్యంలో, ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత రాజ్యంగాన్ని సొంతంగా రూపొందించి,1950 జనవరి 26న అధికారికంగా భారత శాసనంగా ఆమోదించుకొని ప్రత్యేక పరిపాలనకు పునాదులద్దినారు .దీనితో మనదేశం పరిపూర్ణంగా స్వేచ్ఛ, సమానత్వం,సార్వభౌమ, సామ్యవాద,లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా విరాజిల్లుతూ పేదరికం లేని విరక్షత భారత్ లక్ష య్ సాధనగా ప్రభుత్వాలు అభివృద్ధికి పురోభివృద్ధి బాటలు పడుతూ.. నేడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు యావత్ దేశ ప్రజలు జరుపుకోవడం సంగర్వసంతోషమే... అట్టి పండుగలో దేశ ప్రజలమైన మనమందరం కూడా పాలి భాగస్తులమై, మహనీయులకు ఘన నివాళులర్పించి,జాతీయ జండాకు వందనం సమర్పించడం మన భాద్యత.

**వికసిత భారత్ లక్ష యంగా మొక్కవోని కార్యాకృషి...**

భారతదేశానికి స్వాతంత్రం సాధించుకున్న నాటినుండి నేటి వరకు ఆయా ప్రభుత్వాల పాలకులు అకుంఠిత దీక్షతో పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలని లక్ష యంగా ముందుకు సాగుతూ, అభివృద్ధి,సంక్షేమ,పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన వసతులు కల్పించేలా బహుళ ప్రాయోజిత కార్యక్రమాలు చేపడుతూ పేదరికం చాలావరకు తగ్గించడంలో మొక్కవోని కార్యాకృషి వహించిన ఘనత ప్రపంచానికి ఆదర్శపాఠం..

**వేళ్ళూనుకుంటున్న అవినీతి....**

మహనీయుల త్యాగాలతో ఏర్పడ్డ ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో కలెక్టర్ మొదలుకొని అటెండర్ ఉద్యోగి వరకూ..? కొందరు ప్రబుద్ధులు అవినీతి లంచావతారులుగా ఏర్పడి దేశ సంపదను అందిన కాడికి దోచుకుంటూ, పోగేసిన నల్లధనాన్ని దేశవిదేశాల బ్యాంకులు, స్విస్ బ్యాంకుల్లో గుట్టు చప్పుడు కాకుండా దాచి ప్రజాభివృద్ధికి కంటకకుంటుగా మారిందనడంలో అతిశయోక్తి కాదనడానికి సాక్షాత్తు ప్రధాని మోడీనే ఎన్నికల మేనిఫెస్టోలో విదేశాల్లో ఉన్న వేల కోట్ల నల్లధనాన్ని భారత్కు రప్పించి ప్రజలకు పంచుతామనే హామీ ఇచ్చిన మాట తెలిసిందే కాగా.. కాగా ఆ దిశగా ప్రభుత్వాలు ముందడుగు వేయకపోవడం వెనుక అంతర్యం ప్రజలకు తెలవాల్సి ఉంది. అందుకు మరో నిదర్శనమే గత 20242025వ సంవత్సరంలో, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వారు ఇచ్చిన నివేదిక ప్రకారం ఆయా అవినీతి దర్యాప్తు సంస్థలైన..సిబిఐ 807,ఏసీబీ 502,ఈడి775 మందిని పలు అవినీతి ఆరోపణల కేసుల్లో పట్టొకొని దర్యాప్తు చేపడుతుండగా, ఇటు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో గత 2025లో 199మందిని పట్టుకొని దర్యాప్తు చేయడం గమనార్హం కాగా ఇది 2023తో పోల్చుకుంటే 60శాతం పెరిగిందని కణంకాల మాట. కాగా ఇట్టి అవినీతి అత్యధికముగా రెవిన్యూ, నీటిపారుదల శాఖల్లోనే అవినీతి కేసులు కావడం గమనార్హం.. కాగా ఇట్టి అవినీతిపై ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా కూడా అవినీతి మూకలకు జంకు బెంకు లేకపోవడం వెనుక ఆంతర్యం ప్రభుత్వాల ఉదాసీనత, భాద్యతను ప్రశ్నిస్తుందనేది వాస్తవం..

**దేశంలో నేటికీ విస్తుగొలుపేలా ఆకలి కేకలు...**

నేడు 77 ఏళ్ల స్వాతంత్ర దేశంలో పూర్వంతో పోలిస్తే దేశంలో నేటికీ ఆకలి కేకలు తగ్గినా కూడా అదే నాటి విస్తు గొలుపే ఆకలి కేకలు నేటికీ దేశంలో అనేక చోట్ల తాండవిస్తూ ఉండడం కొసమెరుపు. దీనికి గల ప్రధాన కారణం ఆర్థిక వెనుకబాటు, సరైన విద్య, వైద్య,మౌలిక సదుపాయాలు లేకపోవడం దేశ సంపద అందరకు సమానంగా అందేలా చూడడంలో ప్రభుత్వాలు ముందుకు పోవడంలో వెనుకబడడమే ప్రధాన కారణం. కాగా నేటి గణతంత్ర భారతదేశంలో మహనీయులు కలలుగన్న భారతీయ బిడ్డలంగా బాధ్యతతో ముందడుగు వేసి పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చి అట్టికాలను సహకారం చేసి ప్రపంచ ఖ్యాతిగా భారత్ ను నేలపడంలో కృషి చేయాలని ప్రజల తరుపున మహనీయులకాంక్ష...



## హుజూరాబాద్ వార్త

# ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు గ్రామంలో సర్పంచ్ బండి వనజ




కళాధర్, అంగన్‌వాడీ టీచర్స్, ప్రజలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఒక శక్తివంతమైన ఆయుధం అని, ఎన్నికల ప్రభావాన్ని వివరించి, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ప్రతి ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సర్పంచ్ వనజ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ పద్మ, కోమల, జ్యోతి, పిల్లల రాజు, బండి నాగరాజ్, బాబు, ఐలయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు

# జాతీయ హాకీ పోటీలకు హుజురాబాద్ క్రీడాకారులు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ఈనెల 27 నుండి జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరగనున్న జాతీయ స్థాయి హాకీ పోటీలకు హుజురాబాద్ కు చెందిన నలుగురు హాకీ క్రీడాకారులు ఎంపికయ్యారు. జనవరి 9,10,11 తేదీలలో వనపర్తి జిల్లాలో జరిగిన 69 రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న నిమ్మటూరి లవణీ ప్రియ, ఈ. రిషిక, సాదుల అభినయ్, కె. చరణ్ లు అత్యంత ప్రతిభ కనబరచడం, జట్టు విజయానికి వీరి నైపుణ్యం తోడు కావడంతో వారిని జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. హుజురాబాద్ కు చెందిన నలుగురు క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, హాకీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి తిరుపతి,

గంగిశెట్టి ఉమా మహేశ్వర్, భూసారపు శంకర్, వేముల రవి కుమార్, ఎండి. సజ్జు, సాదుల శ్యాం కుమార్, టి. శ్రీనివాస్, మాటూరి రాజేష్, సాయి కృష్ణ, కాయంకంటి రాజేష్, గుడ్డేలుగుల ప్రదీప్, సబ్బని విక్రం, మోటపోతుల విక్రమ్, వినయ్, వంశీ, విపుల్ బన్ని, రాజ్ కుమార్, మతిన్, మధు తదితరులు అభినందించారు.

# ప్లాస్టిక్ నిషేధం కలేనా!

*ఏన్కూరు,జనవరి 25, ప్రభాతవార్త :*

ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మిళిత పదార్థం.దీంతో అనేక వస్తువులు తయారు చేయవచ్చును.ఈ అత్యంత అందంగాను..రంగు రంగులతో ఉండి అత్యంత చౌకగా ఉండటంతో..ప్లాస్టిక్ ప్రపంచ వ్యాప్తంగా బాగా ప్రచారంలోకి వచ్చింది.దీంతో తయారు కాబడిని వస్తూ వంటూ ఏదీ లేదు.స్వతహాగా ప్లాస్టిక్ విష పూరితం కాదు.ఆరోగ్యానికి అంతకన్నా హానికరం కాదు.. కానీ వాటి వ్యర్థ పదార్థాల వలన పర్యావరణానికి కలిగే ముప్పు అంతా ఇంతా కాదు.

**ప్లాస్టిక్ అంటే ఏమిటి.?**

ప్లాస్టిక్ అంటే పాలిమర్లు..మోనోమార్లు అనే పునరుక్తమయ్యే యూనిట్లని కలి గి ఉన్న పెద్ద అణువులు.ప్లాస్టిక్ సంచుల విషయంలో పునరుక్తమయ్యే యూ నిట్లు ఎథిలిన్..పాలి ఎథిలిన్ అణువులు బహురూపం చెందినప్పుడు..అవి పొడవైన కర్బన అణువుల చెయిన్లను ఏర్పరుస్తాయి.ఇందులో ప్రతి కార్బన్ రెండు హైడ్రోజన్ పరమాణువులతో బంధం ఏర్పరచుకుంటుంది.

**ప్లాస్టిక్ సంచులు వేటితో తయారవుతాయి?**

ప్లాస్టిక్ సంచులు మూడు రకాల మౌలిక పాలిమర్లలో ఏదైనా ఒకదానితో త యారవుతాయి.పాలి ఎథిలిన్..1:ఎక్కువ సాంద్రత గల పాలిఎథిలిన్(హె.చ్. డి పి ఇ)..2.తక్కువ సాంద్రత గల పాలి ఎథిలిన్ (ఎల్ డి పి ఈ)..3.సరళంగా తక్కువ సాంద్రత గల పోలిఎథిలిన్(ఎల్ ఎల్ డిపిఇ) కిరాణా సంచులు..సా మాన్యంగా హెచ్ డి పి ఈ తో.. డ్రై క్లీనర్ నుండి వచ్చే సంచులు ఎల్.డి.పి.ఇ అయి ఉంటాయి.ఈ మెటీరియల్ లో పెద్ద వ్యత్యాసం ఏమిటంటే..పోలిమర్ చెయన్ శాఖలుగా ఏర్పడే పరిమాణం.హెచ్.డిపిఈ.. ఎల్.ఎల్.డి.పి.ఈ..శాఖ లు కానీ చెయిన్లతో సరళముగా చెయన్లు ఉంటాయి.ఎల్.డి.పి.ఈ.లో శాఖల తో చెయిన్ల ఏర్పడతాయి.

**తీసుకువెళ్లే ప్లాస్టిక్ సంచులు వలన కలిగే సమస్యలు.**

ప్లాస్టిక్ సంచులని సరిగా పార వేయకపోతే..డ్రైనేజీ సిస్టంలోకి వెళ్లి వాటిని మూసి వేయడం వల్ల అపరిశుభ్రమైన వాతావరణాన్ని కలుగజేసి..నీటి ద్వారా వచ్చే వ్యాధులను కలుగచేస్తాయి.పునర్వినియోగం..రంగుల ప్లాస్టిక్ సంచులు..భూమిలోకి శ్రమించి మట్టిని..ఉప మట్టి నీటిని కలుషితం చేసే కొన్ని రసాయనాలను కలిగి ఉండవచ్చు..పునర్వినియోగం చేయడానికి ఉపయోగించే యూనిట్లు..పర్యావరణపరంగా ప్రతిష్టమైనవి కాకపోతే..పునర్వినియోగం సమయంలో ఉత్పత్తి అయ్యే విష పూరిత ఆవిరి వలన పర్యావరణ సమస్యలు కలుగుతాయి.మిగిలిపోయిన ఆహారం కలిగి ఉన్నా లేదా..ఇతర వ్యర్థ పదార్థాలతో కలిసిపోయి ఉన్న కొన్ని ప్లాస్టిక్ సంచులను జంతువులు తినడం వల్ల హానికరమైన ప్రభావాలు కలుగుతాయి.పొడవ్వని చొచ్చుకు పోనీయని స్వభావం కల..ప్లాస్టిక్ కారణంగా..మట్టిలో పారవేస్తే..భూగర్భ జల ఏక్విఫెర్లు నింపకుండా అడ్డుకోవచ్చు.అంతే కాకుండా..ప్లాస్టిక్ ఉత్పాదనల లక్షణాలని మెరుగుపరచడానికి..పాడయ్యే ప్రతి చర్యని నిరోధించడానికి సాధారణంగా ఎడిటివలను..ప్లాస్టి సైజర్లను..పిల్లర్లను..అగ్నిమాపకాలని..పిగ్ మెంట్లని ఉపయోగిస్తారు.ఇవి ఆరోగ్యం మీద ప్రభావాన్ని కలిగి ఉంటాయి. కదలని మురుగు..జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఏ వీధిలో చూసిన చెత్త కుప్పలు దర్శన మిస్తుంటాయి.వీటిలో అధిక శాతం కనిపించేవి ప్లాస్టిక్ సంచులే.చిన్న దు కాణాల నుంచి.. కూరగాయల షాపుల్లో ఎక్కడ చూసినా ఇవే కనిపిస్తాయి. విచ్చలవిడిగా ఉపయోగించి అవసరం తీరాక రోడ్ల పైన పడవేస్తుండటంతో అవి మురికి కాలువలోకి చేరుతాయి.రోడ్లపై ప్లాస్టిక్ కవర్లు పడవేయడంతో పశువులు వాటిని తిని అనారోగ్యం పాలవుతున్నాయి.

**ప్లాస్టిక్ కవర్లు నిషేధం అమలు కావడం లేదు :**

ప్లాస్టిక్ కవర్లు నిషేధించడం జరిగిందంటూ..అధికారులు చెబుతున్నారే గాని.. అమలుకు మాత్రం నోచుకోవడం లేదు.ప్రజలు టన్నులకొద్ది ప్లాస్టిక్ సంచులు.. కాగితాలు వినియోగిస్తుండడంతో పాటు తినే ప్రతి ఆహారము వాటితోనే ప్యా క్ చేసి ఇస్తుండడంతో మనిషి ఆరోగ్యానికి పెను ప్రమాదం తప్పదని నిపుణు లు హెచ్చరిస్తున్నారు.దీంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలు అసలు ప్లాస్టిక్ వినియో గం దెబ్బకు ఆరోగ్యం బాగా ఉంటుందో..లేదోనని చర్చించుకుంటున్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

## న-పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య
## -ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య అన్నారు. ఆదివారం పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటూ నిజాయితీగా నాయకులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య మాట్లాడుతూ, ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని , ఎన్నికల సమయంలో ఎలక్షన్



కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం పెద్దపల్లి ఆర్డీఓ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. సీనియర్ ఓటర్లను ఆర్డీఓ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఎన్సీపీ-యూటీపీఎం పొత్తు

## ఐదు ఉమ్మడి జిల్లాల్లో కలిసి పని చేయాలని తీర్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎన్సీపీ, ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూవ్‌మెంట్ మధ్య కీలక పొత్తు కుదిరింది. ఎన్సీపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో, యూటీపీఎం వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్న సమావేశంలో ఈ మేరకు తీర్మానం జరిగింది.కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఉమ్మడిగా పని చేయాలని నిర్ణయించారు. ఈ పొత్తులో భాగంగా ఎన్సీపీ, యూటీపీఎం నాయకులు, కార్యకర్తలు కలిసిమెలిసి ఎన్నికల్లో రెండు పార్టీల అభ్యర్థులను గెలిపించేందుకు సహకరించుకోవాలని తీర్మానించారు.ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎన్సీపీ పార్టీ గుర్తు గడియారం పై పోటీ చేసి అభ్యర్థులను గెలిపించి ఎన్సీపీ జెండాను ఎగురవేస్తా మని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో సత్తా చాటుతామని పేర్కొన్నారు.మేకల చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ,రాబోయే ఎన్నికల్లో ఎన్సీపీ-యూటీపీఎం కలిసిన శక్తి స్పష్టంగా కనిపిస్తుందని, ఉమ్మడి కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కుమార్ నాయక్, గాలి రమేష్ యాదవ్, కేంసారం సమ్మన్న, పోతిరెడ్డి నాగకృష్ణ, జంగ కొమురయ్య, గడ్డి ఐలయ్య, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల నిర్వహణ, అభివృద్ధి కోసం కమిటీ

జూలపల్లి,ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో ఆదివారం నూతన దేవాలయాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజల సమక్షంలో కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. కమిటీ వివరాలు:దేవాలయాల నిర్వహణ, అభివృద్ధి కోసం ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం వివరాలు.గౌరవ అధ్యక్షులు: నాంపల్లి స్వామిఅధ్యక్షులు: ఎల్లంకి రాజుఉపాధ్యక్షులు: మరిపెల్లి సదప్రధాన కార్యదర్శి: అడ్డగుంట పరశరాములు గౌడ్‌కార్యదర్శి: బండి రాములుక్యాషియర్: కోడూరి చంద్రమోళికమిటీ సభ్యులు:కమిటీ సభ్యులుగా శ్రీరాముల అంజయ్య,మారం సుభాష్,తీగల అంజయ్య,మల్లారపు



శ్రీనివాస్,దాసం రవి,బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ,అడ్డగుంట నరసయ్య గౌడ్,కోడూరి ప్రవీణ్ గౌడ్,బత్తిని లక్ష్మీనారాయణ గౌడ్,బొద్దుల నారాయణ,కోటగిరి లచ్చయ్య,కట్ల కనకయ్య,మడ్డి శ్రీనివాస్ గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అభివృద్ధికి కృషి చేస్తాం:ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని, గ్రామ దైవ కార్యాల నిర్వహణ లోనూ, ఆలయాల అభివృద్ధిలోనూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు.

# ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాకు నూతనంగా నియమితులైన ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవనంలో జరిగిన కార్యక్రమంలో డీవీఎంసీ సభ్యులు కవ్వంపల్లి సతీష్, దావు రమేష్, జాడి ప్రభాకర్, ఇరుగురాల భాగ్యలక్ష్మి మలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య మాట్లాడుతూ, జిల్లాలో దళిత, ఆదివాసీ వర్గాలపై జరుగుతున్న దాడులు, కుల వివక్షకు అడ్డుకట్ట వేయడంలో విజిలెన్స్ కమిటీలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. బాధిత దళితులకు ఎల్లవేళలా అండగా నిలవాలని కోరారు.డీవీఎంసీ సభ్యులు కవ్వంపల్లి సతీష్ మాట్లాడుతూ, దళిత అనగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మైసా రాజేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి సహాయం

రామగిరి, ప్రభాతవార్త:

కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన తాటికొండ సత్తయ్య, విమల అనే నిరుపేద కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, రూ.1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దాసరి రమేష్, సిద్దు పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ఎస్‌సిఇయు బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్

సింగరేణి ఆర్జీ 2 డిజిఎంకు సమ్మె నోటీసు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



ఫిబ్రవరి 12న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్‌సిఇయు) ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 2 డిజిఎం అరవింద రావుకు ఎస్‌సిఇయు ఆర్జీ 2 బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌తో కార్మికులకు తీవ్ర అన్యాయం జరగడమే కాకుండా కార్మిక సంఘం ఏర్పాటు మొదలుకొని కార్మికుల హక్కు అయిన సమ్మె చేయడానికి కూడా అనేక నిబంధనలతో కార్మిక హక్కులు కాలరాయపడుతున్నాయన్నారు. దేశ వ్యాప్త సమ్మెను సింగరేణి వ్యాప్తంగా కార్మిక సంఘాలతోపాటు ప్రజా సంఘాలు, రైతు సంఘాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ వినయ్, ఉల్లి మొగిలి, సోమారపు వెంకన్న, సంపత్ కుమార్, రాంప్రసాద్, గద్దల నరసింహారావు, వినేష్, శివ కుమార్, రాజేందర్, మురళీ, రాజశేఖర్, శివ, రవి తదితరులున్నారు.

## ఆత్మీయ సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ కే గార్డెన్స్‌లో ఆదివారం అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో రామగిరి మండలం నాగపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్‌లను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లాలోని యాదవ సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భాగంగా ఆమెను సన్మానించి, మెమోంటో అందజేశారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ దివ్య సుధాకర్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

## సామాన్యుని వజ్రాయుధం ఓటు

### -ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యంలో సామాన్యుని వజ్రాయుధం ఓటు అని అల్లూరు గ్రామ పాలనాధికారి మహేష్ అన్నారు. అల్లూరు గ్రామ పాలనాధికారి మహేష్ ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు ప్రాముఖ్యతను ఆయన వివరించారు. అనంతరం బెస్ట్ బి ఎల్ ఓగా నిలిచిన బూత్ లెవెల్ అధికారి రావుల శ్రీమాలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.



## జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు గెలుచుకుంటాం: మంత్రి ఉత్తమ్

### ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం అడ్లూరి ,మహేష్ కుమార్





కోరుట్ల, ప్రభాతవార్త :

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల జిల్లాలో గల ఐదు మున్సిపాలిటీలను కైవసం చేసుకోబోతున్నామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి అన్ని చైర్మన్ సీట్లను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటాపోటీగా ఉన్నారని సీట్లు రాని నాయకులు ఎలాంటి అధైర్యాన్ని గురికాకుండా ఉండాలన్నారు. సీట్లు రాని అభ్యర్థులందరికీ నామినేటెడ్ పదవులను కేటాయిస్తామని, కాంగ్రెస్ సీట్లు పొందిన వారి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఎస్సారెస్పీ కెనాల్ పై బ్రిడ్జి నిర్మించేందుకు రూ. 2కోట్లు మంజూరు చేయిస్తానన్నారు. కోరుట్ల పట్టణ ప్రజల తాగునీటి ఎద్దడి తీర్చేందుకు ఎస్సారెస్పీ కెనాల్ నుండి నీటిమళ్లింపులకు అనుమతులు ఇస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం ఈ మూడు సంవత్సరాలు తో పాటు మరో ఐదు సంవత్సరాలపాటు అధికారం దక్కించుకోనుందన్నారు. కోరుట్ల నియోజకవర్గం లో మరిన్ని రేషన్ కార్డుల మంజూరు కి ఆదేశాలు జారీ చేస్తామని సూచించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో గత పది సంవత్సరాల నుంచి చేపట్టని అభివృద్ధిని ఈ రెండు సంవత్సరాల్లో చేపట్టామన్నారు. ఇటీవల మేనేజర్ అయిన నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని, ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టంకట్టి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ టికెట్ కేటాయింపుల విషయంలో నాయకుడు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తాము చేపడుతున్న సర్వేల ద్వారా గెలిచే గుర్రాలకే టికెట్ కేటాయించడం జరుగుతుందన్నారు. టికెట్ లభించని నాయకులందరికీ నామినేటెడ్ పదవులు అందరిస్తామని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన రెండేళ్లలో సుమారు 80 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు పేదలకు ఉచిత సన్న బియ్యం, ఉచిత బస్సు 200 యూనిట్ల కరెంటు, 500 కే సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తుందన్నారు. మంత్రులు తమ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మీయ సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ కే గార్డెన్స్‌లో ఆదివారం అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో రామగిరి మండలం నాగపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్‌లను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లాలోని యాదవ సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భాగంగా ఆమెను సన్మానించి, మెమోంటో అందజేశారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ దివ్య సుధాకర్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

## ఘనంగా ప్రారంభమైన రేణుక ఎల్లమ్మ పట్నాల పండుగ



మల్యాల /ప్రభాతవార్త మల్యాల

మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాల పండుగ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది, ఈ సందర్భంగా స్థానిక ఎల్లమ్మ ఆలయంలో గీత కార్మిక సంఘం నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఎల్లమ్మ ఉత్సవ విగ్రహం తో డప్పు చప్పులతో ఊరేగింపుగా గీత కార్మిక కుటుంబాల ఇండ్లకు జోగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ఓడి బియ్యం , కనుమలుతో కానుకలు సమర్పించి దర్శించుకున్నారు, ఐదు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు, ఫిబ్రవరి 3న పట్నాల పండుగతో పాటు శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు, కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, నాయకులు యాగండ్ల సుమన్ గౌడ్, చిరంజీవి , విజయ్, రాజు, బావు శంకర్, పొన్నం శ్యామ్ గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు,

## కేంద్ర ప్రభుత్వ మెడల్ కు ఎంపికైన ఏఎస్ఐ ఆనందం

మల్యాల /ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించే మెరిటోరియల్ సర్వీస్ మెడల్ కు స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ బొడ్డు ఆనందం ఎంపికయ్యారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 12 మందికి ఈ మెడల్ ప్రకటించగా, అందులో జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్లో మల్యాల సర్కిల్ లో విధులు నిర్వహిస్తున్న ఆనంద్ కు అవకాశం దక్కింది, విధి నిర్వహణలో నిబద్ధతతో, కష్టపడి పని చేసే పోలీసు అధికారులకు ఇలాంటి మెడల్స్ రావడం గర్వకారణమని, ఇతర సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఏ ఎస్ ఐ ఆనందం ను అభినందించారు ,

## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అగ్నిప్రమాదం

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ కాలనీకి చెందిన కమలాకర్ అనే వ్యక్తి ఇంటి సమీపంలో నిర్వహిస్తున్న కిరణ షాప్ లో ఈనెల 24న రాత్రి కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్ని ప్రమాదం సంభవించిందని, ఈ సంఘటన లో తన షాప్ లోనీ సుమారు 2 లక్షల విలువైన కిరాణా సామాను కాలిపోయినట్లు బాధితుడు ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## కొండగట్టులో సమాచార శాఖ కమిషనర్ పూజలు

మల్యాల /ప్రభాతవార్త




ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు ఆయనకు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు, కార్యక్రమంలో తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, అర్చకులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు



చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణ కేంద్రానికి పలువురు కరీంనగర్ ఇందిరా భవన్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీలో వడ్లూరి సరితశ్రీనివాస్ దంపతులు, వడ్లూరి రాజయ్య, సింహాచలం తులసి ప్రభాకర్ దంపతులు చేరగా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, ముద్దం తిరుపతి గౌడ్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ , మునిగాల చందు, గుంటి స్వరూప, పిట్టల వెంకటేష్, లింగంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలపల్లిలో ఉచిత వైద్య శిబిరం


చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని చిట్యాలపల్లి గ్రామపంచాయతీ 8 వ వార్డు సభ్యుడు మడుపు నరేందర్ ఆధ్వర్యంలో వజ్ర హాస్పిటల్ కరీంనగర్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని మందులు అందజేశారు. అనంతరం వజ్ర హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## డాక్టర్ నరేష్ బాబు కు సేవారత్న పురస్కారం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి మల్లాపూర్ కు చెందిన డాక్టర్ గంధం నరేష్ బాబుకు మదర్ తెరిసా సేవ రత్న జాతీయ పురస్కారాన్ని అందజేశారు ఈ మేరకు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో పలువురు సినీ నటులు ఈ అవార్డును ప్రధానం చేశారు గంధం నరేష్ గత కొద్ది కాలంగా సామాజిక సేవారంగంలో విశిష్ట సేవలను అందించి మిమిక్రీ రంగంలో కూడా తనకంటూ ప్రత్యేకతను సాధించుకున్నాడు ఈ నేపథ్యంలో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంధం నరేష్ అందిస్తున్న సేవలను మనం ఫౌండేషన్ గుర్తించి మదర్ తెరిసా సేవ రత్న జాతీయ పురస్కారాన్ని అందజేశారు ఈ సందర్భంగా పురస్కార గ్రహీత మాట్లాడుతూ ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరుగుతుందని అన్నారు

# టెంపుల్ సిటీగా వేములవాడ అభివృద్ధే లక్ష్యం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



టెంపుల్ సిటీగా వేములవాడను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వేములవాడలోని పలు సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. అనంతరం 10లక్షలతో భగవంత రావు నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఇప్పటికే రూ.150కోట్లు మంజూరు చేశామని, పనులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. అలాగే 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు

రైతు సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య

చందుర్తి ప్రభాతవార్త:



రైతులు రసాయనిక ఎరువులకు స్వస్తి పలికి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకంతో భూమి నిస్సారమవుతోందని, రైతులందరూ సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసాయం వైపు మొగ్గు చూపి అధిక దిగుబడును సాధించాలన్నారు, మండల పరిసర గ్రామాల్లో ఉన్న రైతులు భూసార పరీక్షలు చేయించుకొని దానికి అనుగుణంగా ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి నాణ్యతమైన వ్యవసాయాన్ని చేపట్టాలని కోరారు, రైతులు అధిక శాతం యూరియా, పొటాష్ వివిధ రకాల మందులు కలిపి చల్లడం పిచికారి చేయడం వల్ల పంటల్లో దిగుబడి తగ్గి భూసారం తగ్గుతుందన్నారు, తెలంగాణ రాష్ట్రంలో భూమిలో జింక్ శాతం తక్కువనందున జింకు తప్పకుండా వాడాలని కోరారు. వ్యవసాయ అధికారి అశోక్ కుమార్ రైతులకు రసాయనిక ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో చందుర్తి సర్పంచి పులి సత్యం గౌడ్, రామన్నపేట సర్పంచి పోతరాజు భారతి నగేష్, మాజీ సర్పంచ్ దుమ్ము ఆనంద్ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## యాదవ యూత్ మండలాధ్యక్షుడిగా సుడిగేపు పర్శరాములు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల యాదవ యూత్ సంఘ సభ్యులు ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సుడుగేపు పర్శరాములు, ఉపాధ్యక్షుడిగా గెంటే ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ధర్మా గంగమల్లయ్య (చింటు), కోశాధికారిగా ముచ్చర్ల శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భముగా నూతన అధ్యక్షుడు సుడిగేపు పర్శరాములు మాట్లాడుతూ.. యాదవ యువకులు రాజకీయంగా ఎదగాలని, యూత్ అభివృద్ధిని చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు యూత్ సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు.దర్ర నరేష్,సుడిగేపు వెంకటేష్,బొచ్చు హరీష్,బొచ్చు ప్రవీణ్,గొరె నరేష్, దర్ర మహిపాల్,దర్ర గంగమల్లయ్య పాల్గొన్నారు..

## కిష్టంపేటలో వైద్య శిబిరం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు, సర్పంచ్ మోకెనపల్లి దేవరాజు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మొకేనపల్లి దేవరాజు మాట్లాడుతూ కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కొమ్ము సాగర్,గుర్రం కిరణ్, కోట కరుణాకర్, దాసరి శ్రీకాంత్ వార్డు సభ్యులు తిరుపతి, గసికంటి రాములు, బైరగోని గోపి గౌడ్, నాగ మల్లేశం, మంజుల, వరలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

## సనుగుల గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు, గ్రామానికి చెందిన గంగాధర శ్రీనివాస్ పెద్దపల్లి జిల్లాలో మిషన్ భగీరథ ఈ ఈ గా విధులు నిర్వహిస్తున్నారు,స్వ గ్రామం పై మమకారంతో పాలకవర్గానికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈకార్యక్రమంలో సర్పంచ్ బోడిగె లావణ్య అనిల్ గౌడ్ ఉపసర్పంచ్ శనిగరపు స్వామి వార్డుసభ్యులు రామిని సాయి, కృష్ణ, బూర్ల రెడ్డి, జంగిలి పద్మ, మల్లారెడ్డి,మధు, నవ్య సుదర్శన్,అభేద బానుమొకానపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## సర్వమతాలకు ప్రజా ప్రభుత్వం సమ ప్రాధాన్యం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**


వేములవాడ, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాల వారికి ఒకే రకమైన ప్రాధాన్యతను కల్పిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడలోని పలు చర్చిలను ప్రభుత్వ విప్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో శాంతి నెలకొనేందుకు యేసు చూపిన మార్గం నడవాలన్నారు. పేదల సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత ్వం కృషి చేస్తుందని తెలిపారు. వేములవాడ పట్టణంలో రూ.1.30కోట్లతో క్రిస్టియన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## నిత్యాన్న దాన ట్రస్ట్‌కు రూ.1,00,116 విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి నిత్యాన్నదాన చారిటబుల్‌ట్రస్ట్‌కు హనుమకొండ వాస్తవ్యులు చింతల క్రాంతి కుమార్ శ్రీ లక్ష్మి దంపతులు రూ.1,00,116 విరాళ అందజేశారు. ఆలయ ప్రోటోకాల్ సహాయ కార్య నిర్వహణాధికారి జి.అశోక్ కుమార్‌కు విరాళం అందజేయగా, దాతలకు ఆయన రశీదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఉన్నారం భాస్కర్, రుద్ర సమీర తదితరులున్నారు.

## క్రీడల్లో యువత రాణించాలి

ప్రభాత వార్త కోనరావుపేట:



క్రీడల్లో యువత రాణించాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గొట్టె రామచంద్రం అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని యువతను క్రీడల వైపు మళ్లించేందుకు క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని ఆదివారం అందజేశారు. యువత శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసంపెంపొందించుకోవాలనే లక్ష్యంతో ఆయన తన సొంత ఖర్చులతో వాలీబాల్‌లు, నెట్లు అందజేశారు.ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. మండల, జిల్లా స్థాయిల్లో క్రీడల్లో రాణించి కోనరావుపేటకు పేరు తీసుకురావాలని కోరుతూ, క్రీడా ప్రోత్సాహానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.లాంగ్ జంప్, అథ్లెటిక్స్‌లో గోల్డ్, సిల్వర్ పతకాలు సాధించిన క్రీడాకారుడిగా తన అనుభవాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, విద్యార్థులు, యువకులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ భీమేశ్వరాలయంను దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషన్ పివి.శ్రీనివాస రావు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ భీమేశ్వరాలయంను రాష్ట్ర సమాచార కమిషన్ పివి.శ్రీనివాస రావు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆయనకు అర్చకులు, వేద పండితులు స్వస్తివాచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచన మంత్రాలు నిర్వహించారు. ఈఓ రమాదేవి శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. తదనంతరం శ్రీ భీమేశ్వర స్వామి వసతి గృహంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విప్‌కు, ఆలయ ఈవోను ఆలయ అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు జి.శ్రావణ్ కుమార్, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జి.అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తదితరులున్నారు.

# సర్వే ఆధారంగానే టికెట్ల పంపిణీ

**-గెలుపు గుర్రాలకే అవకాశం**

**-అధికార పార్టీ ఆచితూచి నిర్ణయం**

మంథని ప్రభాతవార్త;

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ కేటాయించడానికి పార్టీ పరంగా అంతర్గత సర్వ ఆధారంగా నిర్ణయించనున్నారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు టికెట్ కేటాయించడానికి అంతర్గతంగా సర్వే ను నిర్వహించినట్లు తెలుస్తుంది. ఈ సర్వే ఆధారంగానే 13 వార్డులో గెలిచే అభ్యర్థులకు టికెట్లు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో మంథని మున్సిపల్ నుండి 13 స్థానాల గాను కేవలం రెండు స్థానాలు మాత్రమే కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది మిగిలిన పదకొండు స్థానాలు టీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. రాష్ట్రంలో ప్రభుత్వ మారిన నేపథ్యంలో టీఆర్ఎస్ కు చెందిన ఏడుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు దీనితో మున్సిపల్ చైర్మన్ చివరి సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ కైవసమైంది. కానీ ప్రస్తుతం ఇలాంటి పరిస్థితులు ఏర్పడకుండా అధిష్టానం టికెట్ల కేటాయింపు లోనే సరైన నిర్ణయాలు తీసుకుంటు గెలిచే వారికే టికెట్లు కేటాయిస్తే చైర్మన్ పదవి కైవసం చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తుంది. మరో రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలు వడనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ టిక్కెట్టు ఆశించడానికి




చాలామంది ఆశావహులు వారి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంతర్గతంగా చేసుకున్న సర్వే ఆధారంగా పార్టీ టికెట్లను కేటాయించే అవకాశాలు ఉన్నాయి. కాగా సర్వేలో ఎవరి పేరు ఉంటుందో ఎవరి పేరు ఊడిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు వద్దకు టికెట్ కోసం ఆశావహులు అనేకమంది క్యూ కడుతున్నారు. పార్టీ అధిష్టానం ఇంతవరకు ఎవరికి టికెట్టు ఖరారు చేయలేదు. కొంతమంది అభ్యర్థులు తమకు తప్పకుండా టికెట్ వస్తుందని ఆశాభావంతో ప్రచారంలో నిమగ్నమయ్యారు. మున్సిపల్ ఎన్నికలు సమీపించే కొద్ది మంథని మున్సిపల్ లో అధికార పార్టీ టికెట్ ఎవరికి దక్కుతుందోనని ఆశావహులు ఎదురు చూస్తున్నారు.

# దోపిడీ లేని నవ సమాజ నిర్మాణం కోసం పోరాడుతా

**- ప్రజా పక్షపాతిగానే కొనసాగుతా**

**-మాజీ మావోయిస్ట్ నేత చంద్రన్న**

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన మాజీ మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాదరావు (అలియాస్ చంద్రన్న) లొంగిపోయిన అనంతరం తన సొంత గ్రామానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికి,ఘనంగా సన్మానించారు.సుదీర్ఘ కాలం తర్వాత తన కుటుంబ సభ్యులు,బాల్య మిత్రులతో కలిసి ఆయన ఆత్మీయంగా గడిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ లేని నవ సమాజ నిర్మాణం కోసం తన చివరి శ్వాస వరకు పోరాడుతానని స్పష్టం చేశారు.ఆనాడు నక్సలైట్ ఉద్యమం వల్లే ప్రజల్లో ప్రశ్నించే తత్వం ఏర్పడిందని, సమాజంలో అసమానతలు ఉన్నంత కాలం మావోయిస్టు సిద్ధాంతం అంతం కాదని పేర్కొన్నారు. ప్రస్తుతం




పార్టీలో సంక్షోభం ఉన్నప్పటికీ, తాను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ బూర్జువా పార్టీలలో చేరబోనని ప్రకటించారు. ప్రాణం ఉన్నంత వరకు కమ్యూనిస్టు వాదిగానే ఉంటూ, ప్రజా జీవితంలో కొనసాగుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లూరి ప్రశాంతి వేణుగోపాలరావు,కంది చొక్కారెడ్డి, మాజీ సర్పంచ్, బాల్యమిత్రులు, గ్రామస్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర ఆర్టీసీ సిబ్బందికి టీ షర్టుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆసియాలోనే అతి పెద్ద ట్రైబల్ ఫెస్టివల్ అయిన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు భక్తులకు ప్రయాణ సేవలందించే ఆర్టీసీ సిబ్బందికి సితార హాస్పిటల్ టీషర్టులను పంపిణీ చేసింది. డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర అధికారుల కోసం ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేకంగా రూపొందించిన ఈ టీ షర్ట్స్ ను ఆదివారం పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మేడారం జాతర క్యాంపులో విధులు నిర్వహించే సిబ్బందికి సితార హాస్పిటల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు సితార హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి ప్రోత్సాహకాలు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీకి మరమ్మత్తులు

రామగిరి, ప్రభాతవార్త:




రామగిరి మండలం నాగపల్లి గ్రామంలోని సి బ్లాక్‌లో పైపు లైన్ లీకేజీకి సర్పంచ్ కొండవేన దివ్యా సుధాకర్ ఆదివారం మరమ్మత్తులు చేయించారు. సి బ్లాక్ లో పైప్ లైన్ పగిలి నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గమనించి వెంటనే లీకేజ్ పైప్ లైన్ పనులను సర్పంచ్ సిబ్బందితో మరమ్మత్తులు చేయించి సమస్య పరిష్కరించారు. దీంతో సర్పంచ్‌కు సి బ్లాక్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట పెయ్యల ఓదెలు, ఆదవ సుధాకర్, నారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## 24వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఖరారు

**కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించి, ఆశీర్వదించండి**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మున్సిపల్ 24వ వార్డుకు కొట్టె స్వరూప కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఖరారు అయ్యింది. ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ 24వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొట్టె స్వరూప



సదానందంను పెద్దపల్లి మున్సిపల్ 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే ప్రకటించారు. కొట్టె స్వరూప సదానందంను భారీ మెజార్టీతో గెలిపించి, అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టె స్వరూపను 24 వ వార్డు కౌన్సి లర్‌గా గెలిపించేందుకు తాజా మాజీ కౌన్సిలర్ నూగిళ్ళ మల్లన్న కృషి చేయాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు.

# మంథని వార్త

## లోక కళ్యాణం కోసం రుద్ర మహాయాగం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



లోక కళ్యాణం కోసం మహ రుద్ర చేస్తున్నట్లు బసవతత్వ రాజమౌళి స్వామి తెలిపారుమండలంలోని పాండవుల గుట్టపై ఉన్న జగద్గురునీశ్వర స్వామి ఆలయంలో మార్చి నెల 13 నుండి 15 వరకు లోకకళ్యాణం కోసం జరుపబడే రుద్రమహ యాగం కరపత్రం ను ఆదివారం విడుదల చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాగాలో పాల్గొన్న భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని లోక కళ్యాణార్థం జరిగే శత రుద్ర మహ యాగం కరపత్రం ను.. ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ బసవతత్వ రాజమౌళి శ్వర స్వాముల వారు భక్తుల సమక్షంలో విడుదల చేశారు.. ఈ యాగం లో అందరు పాల్గొని ఆయురారోగ్యాలతో సుఖ సంపదలతో,, భోగభాగ్యలతో,, సుభిక్షముగా ఈ ప్రాంతం అంత ఉండాలి అని కోరారు... ఈ కార్యక్రమం లో వేద పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు. బ్రహ్మ శ్రీ తిప్పర్తి సత్యా చార్యులు,రాంరెడ్డి,డాక్టర్ కుమార్,సత్యనారాయణ,, వెంకన్న, రవీందర్.. భక్తులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుతోనే దేశ అభివృద్ధి

**తాసిల్దార్ ధీరజ్ కుమార్**

ఓదెల, ప్రభాతవార్త:





ఓటు హక్కు అనేది దేశ అభివృద్ధికి మార్గం చూపుతుందని తాసిల్దార్ ధీరజ్ కుమార్ అన్నారు ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ఓదెల మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని అన్నారు ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సదస్సులో ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. మండలంలో ఓటరు నమోదు కార్యక్రమంలో బిఎల్ఓ లు చేస్తున్న పనితీరును ఆయన ప్రశంసించి వారిని సన్మానించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును వినియోగించుకొని గ్రామాల అభివృద్ధికి ముందుకు సాగాలని సరైన వ్యక్తిని ఎన్నుకునే హక్కు ఒక్క ఓటరుకు మాత్రమే ఉంటుందని అన్నారు ఓటరు దినం పురస్కరించుకొని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు వేసిన రంగుల పటం అధికారులను ఆలరింప చేసింది ఓటరు దినం చిత్రపటాన్ని వేసిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని పావని స్థానిక తహసిల్దార్,ఎస్సైలు అభినందించారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని జ్యోతి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, రెవిన్యూ సిబ్బంది, కేజీబీవీ అధ్యాపక బృందం, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## రాముని గుండాలా కొండపై రథసప్తమి వైభవం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాముని గుండాలా కొండపై కొలువైన శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో రథసప్తమి వేడుకలు భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది. ఈ సందర్భంగా నరేష్ ఆచార్యులు, వేద పండితుల ఆధ్వర్యంలో 15 జంటలచే శ్రీ లక్ష్మి నారసింహ సుదర్శన హోమం ఘనంగా జరిగింది. వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన హోమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ వేంకటేశ్వర స్వామి సూర్యప్రభ వాహనంపై విరాజిల్లారు. ఆలయ మాడవీధులలో పల్లాకీ ద్వారా కోలాటం, భజన, సంకీర్తనలతో భారీ ఊరేగింపు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కనుల పండుగగా వీక్షించారు. అనంతరం శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్లకు చక్రస్నానం, సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం సింగరేణి స్కౌట్ మాస్టర్స్, రోవర్స్ ఉచిత సేవలందించి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, మేడి తిరుపతి, శివప్రసాద్, గంగాధర్, సంజీవరెడ్డి, నరేష్, శ్రీనివాస్‌తో పాటు సింగరేణి అధికారులు హనుమంతరావు, రమేష్ పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై రథసప్తమి వేడుకలను విజయవంతం చేశారు.

## అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ టోర్నీ

రామగిరి, ప్రభాతవార్త:

మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో జెఎన్‌టియు హైదరాబాద్ యూనివర్సిటీ పరిధిలోని బి జోన్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా సింగరేణి అడ్రియాల లాంగ్వాల్ ప్రాజెక్టు జిఎం కొలిపాక నాగేశ్వరరావు హాజరై పోటీలను ప్రారంభించారు. రెండు రోజుల పాటు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న టోర్నమెంట్ లో పాల్గొంటున్న 8 టీంల నుంచి జిఎం ముందుగా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చదువులతో వచ్చే ఒత్తిడిని క్రీడలతో తగ్గించు కోవచ్చని అన్నారు. మానసిక వికాసం కలుగుతుందని, శారీరక ధృడత్వం వస్తుందన్నారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని,, స్నేహసంబందాలు పెరుగుతాయన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిడి జి.సునీల్ కుమార్, రెఫరీలు కొమురోజు శ్రీనివాస్, ముఖేష్ కుమార్, సత్యం, క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఫైనల్‌లో వాగ్దేవి, మంథని జట్లు

లీగ్ కం నాకౌట్ పద్ధతిలో జరిగిన టోర్లమెంటులో వరంగల్‌కు చెందిన వాగ్దేవి (అటానమస్), మంథని జెఎన్‌టియు మూడేసి మ్యాచ్లు గెలిచి సెమి ఫైనల్ అర్హత సాధించాయి. మొదటి సెమీఫైనల్‌లో వాగ్దేవి (అటానమస్) జట్టు, వాగ్దేవి (జెఎన్‌టియు) జట్టు పై 24/21 గెలిచి ఫైనల్ కు అర్హత సాధించింది. రెండవ సెమీఫైనల్‌లో మంథని జెఎన్‌టియు (ఏ) జట్టు, జెఎన్‌టియు (బి) జట్టుపై రెండు పాయింట్ల (23/21)తేడాతో గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. సోమవారం ఫైనల్ పోటీ జరుగుతుందని నిర్వాహకులు ఎల్ .సత్యనాయక్, లక్ష్మణ్, శ్రీనివాస్ తెలిపారు.

## నూతన రోడ్లకు శంకుస్థాపన చేసిన కొత్తపేట సర్పంచ్

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 25:

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ సింగారం 2 ఎస్సీ కాలనీలో ఆదివారం సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ 30 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నూతన రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ భూక్యా ప్రవీణ్ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంజూరు చేయించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల 30 లక్షల నిధులతో 5 సిసి రోడ్లు, ఒక కాల్వర్ట్ కు గ్రామ ప్రజలు, పాలకవర్గం సమక్షంలో శంకుస్థాపన చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కనకయ్యకు, ఎంపీ బలరాం నాయక్ కి సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇవే కాకుండా ఎమ్మెల్యే సహకారంతో సింగారం2 కాలనీకి కమ్యూనిటీ హాల్ ని మంజూరు చేయిస్తానని, గ్రామానికి ఎలాంటి నిధులు వచ్చిన ముందుగా ఎస్సీ కాలనీలకు ప్రాముఖ్యత ఇస్తామని, దశల వారిగా గ్రామంలో ఉన్న ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామని, గ్రామ అభివృద్ధికి వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూక్యా శ్రీను, బుజ్జి, పుల్లూరి బాలరాజు, మాతంగి ఉపేందర్, ప్రశాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండల కేంద్రంలో ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి కమలాపూర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ఆయుధమని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువత తమ ఓటును నమోదు చేసుకొని, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ తిరుపతి, ఆర్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిపేట రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని నిజామాబాద్ గ్రామంలో గుడిపేట రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆలయ ధర్మకర్తలుగా తాళ్లపల్లి తిరుపతి, రాజేశం, అధ్యక్షుడిగా కొండం దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యాక్షుడిగా తాళ్లపల్లి తిరుపతి, ఈర్ల పర్శరాములు, ప్రధాన కార్యదర్శిగా ఎగ్గే మహేందర్, కార్యదర్శిగా పాలకుర్తి శ్రీనివాస్, కోశాధికారులుగా నెన్నర్ల శ్రీనివాస్, మామిడిపెల్లి శ్రీనివాస్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆలయ నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి సర్పంచ్ సింగం శ్రీహరి, ఉపసర్పంచ్ లంబ రాజు, మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి ప్రభాకర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఆసంపల్లికి గౌరవ డాక్టరేట్ ప్రధానం

మంథని ప్రభాతవార్త;



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆసంపల్లి శ్రీనివాస్ (వాసు) కు ఆసియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఆర్గనైజేషన్ వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఆదివారం డాక్టర్ రేట్ అందించారు. అమెరికన్ విస్డం పీస్ యూనివర్సిటీ గుర్తించిన ఆసియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఆర్గనైజేషన్ ద్వారా పొలిటికల్ బిజినెస్ సోషల్ సర్వీస్ లో శ్రీనివాస్ చేసిన సేవలకు గుర్తింపుగా ఈ డాక్టర్ రేటు ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆసంపల్లి వాసు మాట్లాడుతూ తనకు డాక్టర్ రావడానికి సహకరించిన జూపల్లి తిరుమలరావు కు కృతజ్ఞతలు తెలిపారు.

## లంబాడీల ఐక్యవేదిక ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ రామారావు

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 25:

బయ్యారం మండలం ఎంపీయుపిఎస్ రంగాపురం పాఠశాలలో సెకండరి గ్రేడ్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ రామారావును లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆదేశాల మేరకు లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ రామారావును ఉద్యోగుల మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని మండల సమావేశంలో అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ కుమార్ జాదవ్ కి, రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త రమేష్ నాయక్ నాయకత్వాన్ని జాతి కోసం, జాతి ప్రయోజనాల దృష్ట్యా ఆచరిస్తానని వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లంబాడీల ఐక్య వేదిక లక్ష్యాల కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ రమేష్, లక్ష్మణరావు, రమేష్, బాలాజీ, కిషన్, నాగరాజు, భానోత్ లింగా, రాంబాబు పాల్గొన్నారు.




## మెట్లకు రెలింగ్ లేక ఇబ్బంది పడుతున్న రోగులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



నిత్యం రోగులతో బిజీగా ఉండే గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి వెళ్ళే మెట్లకు రెలింగ్ సౌకర్యం లేకపోవటంతో మెట్లు ఎక్క లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం అనారోగ్యంతో బాధపడుతున్న వారు చికిత్స కోసం పేద మధ్యతరగతి ప్రజలు వస్తుంటారు . అలాగే గర్భిణీ స్త్రీలు పరీక్షలు, వ్యాక్సిన్ ల తీసుకోవటానికి వస్తుంటారు . ఆస్పత్రికి రావటం ఒక ఎత్తైతే అక్కడి నుండి లోపలికి వెళ్ళటానికి మెట్లు ఎక్కటానికి రెలింగ్ సౌకర్యం లేకపోవటంతో అసలే అనారోగ్యంతో బాధపడుతుండగా మెట్లు ఎక్కటానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రోగులు ఆవేదన చెందుతున్నారు. వృద్ధులైతే పాకుతూ మెట్లు ఎక్కుతుండటం ప్రభాతవార్త కంటపడింది. అధికారులు ,ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి లోకి వెళ్లే మెట్లకు రెలింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## స్థల పరిశీలనకే పరిమితమైన కేజీబివి నిర్మాణ పనులు

### -ధర్మపురి కేజీబివిలో తరగతుల నిర్వహణ

బుగ్గారం ప్రభాతవార్త :

బుగ్గారం మండల కేంద్రానికి రెండు సంవత్సరాల క్రితం మంజూరై నిర్మాణం కానీ కస్తూర్బా గాంధీ విద్యాలయం, కస్తూర్బా గాంధీ విద్యాలయం మంజూరు అయిన వెంటనే ఆరవ తరగతి లో ప్రవేశాలు ప్రారంభించి ఇప్పటి వరకు 6 నుండి 8 వరకు క్లాసులను ధర్మపురి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఈ విద్యాలయంలో 6 నుండి 12 తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. ధర్మపురి విద్యాలయంలో విద్యార్థులకు 6 నుండి 12 వరకు తరగతులు నిర్వహణ జరుగుతున్నందున విద్యార్థులు ఎక్కువ ఉండడం వలన బుగ్గారం విద్యాలయం విద్యార్థులకు సౌకర్యంగా ఉండడం లేదు బుగ్గారం మండల కేంద్రానికి కస్తూర్బా గాంధీ విద్యాలయం మంజూరు అయి రెండు సంవత్సరాల పై అవుతున్న అధికారులు స్థల పరిశీలన చేస్తున్నారు. గాని నిర్మాణం జరగడం లేదు, బుగ్గారంలో విద్యాలయం నిర్మాణం జరిగేంతవరకు బుగ్గారంలోనే తరగతులు నిర్వహిస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది. చుట్టుపక్కల గ్రామాల పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకోవడానికి అవకాశం ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. బుగ్గారంలో విద్యాలయం నిర్మాణం జరగపోయినా, తరగతులు నిర్వహణ జరపకపోయిన కస్తూర్బా గాంధీ విద్యాలయం మంజూరు ను రద్దు చేస్తారని ఆవేదన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పేద మధ్య తరగతి విద్యార్థుల విద్యను అభ్యసించడానికి కృషి చేయాలని కోరుచున్నారు.

## నృసింహాలయంలో న్యాయమూర్తుల పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల ప్రిన్సిపల్ న్యాయమూర్తులు రత్న పద్మావతి, నీరజ ,జగిత్యాల జిల్లా అడిషనల్ న్యాయమూర్తి నారాయణ లు ఆదివారం వేరువేరుగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు, అధికారులు దేవాలయంలోకి వారిని ఘనంగా స్వాగతించి, అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేషవస్త్రం తో పాటు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వేములవాడ మున్సిపల్ చైర్మన్ కుర్చీపై అందరి చూపు

**-బీసీ జనరల్ కావడంతో అందరిని ఆకర్షిస్తున్న చైర్మన్ స్థానం**

**-మున్సిపల్‌ను కైవసం చేసుకునేందుకు తీవ్ర కసరత్తు చేస్తున్న ప్రభుత్వ విప్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:




మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం ,సన్నద్ధమవుతుండటంతో, మరికొద్ది రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువడనుంది. ఇప్పటికే ఆయా వార్డుల్లో రిజర్వేషన్లు ఖరారవడంతో రాజకీయ నేతల్లో హడావుడి మొదలైంది. ఎక్కడికక్కడ సమావేశాలు, లెక్కలు, లాబీయింగ్‌లు చేస్తుండడంతో ఎన్నికల వేడి ఒక్కసారిగా పెరిగింది.అయితే రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలతో పోలిస్తే వేములవాడకు ప్రత్యేక గుర్తింపు ఉంది... దక్షిణ కాశిగా పేరుగాంచిన రాజరాజేశ్వర స్వామి క్షేత్రం. రాష్ట్రవ్యాప్తంగా మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్న పవిత్ర స్థలం కావడంతో వేములవాడ పేరు రాజకీయంగానూ మార్మోగుతుంది.వేములవాడ ఆలయంలో జరిగే ప్రతి ముఖ్యమైన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్‌కు ప్రత్యేక ఆహ్వానం ఉండటం ఆనవాయితీ. దీంతో వేములవాడ మున్సిపల్ చైర్మన్ అంటేనే రాష్ట్రవ్యాప్తంగా ఫేమస్ పోస్ట్. ఒకసారి ఆ కుర్చీలో కూర్చుంటే పేరు రాజకీయ వర్గాల్లో మారుమోగడం ఖాయం. ఇదే కారణంగా ఈ చైర్మన్ పదవికి తీవ్ర పోటీ నెలకొంది.గత ఎన్నికల్లో బీసీ మహిళ రిజర్వేషన్ ఉండటంతో పోటీ నామమాత్రంగా సాగింది. కానీ ఈసారి బీసీ జనరల్ కావడంతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఎవరు పైచేయి సాధిస్తారు? ఎవరి వ్యూహం వర్క్ అవుట్ అవుతుంది? అన్న ఉత్కంఠ మొదలైందిఇప్పటికే ఆయా వార్డుల లో అభ్యర్థులు లెక్కలు వేస్తూ, ఎవరి మద్దతు ఎవరికుంటుంది?ఎంతమంది కౌన్సిలర్లు అవసరం? అనే అంశాలపై లోతైన చర్చలు మొదలయ్యాయి. చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఇప్పటి నుంచే గట్టి కసరత్తులు జరుగుతున్నాయి. అవసరమైతే పార్టీలు మారడానికీ వెనుకాడని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగిన విషయం తెలిసిందే. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు పార్టీ సింబల్‌తో జరగనుండటంతో, అభ్యర్థి వ్యక్తిగత ఇమేజ్‌తో పాటు పార్టీ గుర్తు కూడా కీలక పాత్ర పోషించనుంది. దీంతో ఏ పార్టీలో ఉంటే లాభమో అనే అంశంపై పలువురు ఆశావహులు గుట్టుగా మంతనాలు సాగిస్తున్నారు.మొత్తానికి..ఈసారి వేములవాడ మున్సిపల్ ఎన్నికలు రాజకీయ మలుపులు, పార్టీ మార్పులు, పవర్ గేమ్స్‌తో మరింత రసవత్తరంగా మారనున్నాయి.చైర్మన్ కుర్చీ ఎవరిని వరించబోతోంది?చివరి నిమిషంలో ఏ రాజకీయ డ్రామా చోటుచేసుకుంటుందోఅన్నది వేచి చూడాల్సిందే. అయితే అన్ని పార్టీల కన్నా కాంగ్రెస్ పార్టీలో టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది. కొన్ని వార్డులలో ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు కూడా తమకు టికెటు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై ఒత్తిడి తెస్తున్నారు. కాగా నియోజకవర్గ ముఖ్య కేంద్రం కావడంతో ఈసారి తప్పకుండా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర కసరత్తు చేస్తున్నారు గెలుపు గుర్రాలకే టికెట్ కేటాయిస్తామని ఆశావాహులకు చెబుతున్నాడు. పలు వార్డులలో సర్వేలు చేస్తూ ఎవరు మెరుగైన అభ్యర్థి అన్నది పూర్తి అంచనాకు రాలేకపోతున్నట్లు సమాచారం. రెండు రోజులలోగా అధికారికంగా అభ్యర్థులను ఖరారు చేస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. కాగా బి ఆర్ఎస్ నాయకులు చెలిమెడ లక్ష్మీ నరసింహారావు కూడా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించారు అలాగే కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభ్యర్థులను పోటీలో ఉంచేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఏది ఏమైనా వేములవాడలో మునిసిపల్ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి.

# వన దేవతల జాతరకు 175 బస్సులు

- **మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుంది**
- **ఎద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**
- **మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం పెద్దపల్లి ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తెలిపారు. పెద్దపల్లి నుండి మేడారంకు 175 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం మేడారం జాతర బస్సు సేవలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ జిల్లా ప్రజల చిరకాల వాంఛ పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేయించామని చెప్పారు. డిపో పనులు శరవేగంగా సాగుతున్నాయని, అతి త్వరలోనే డిపో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఎక్కువ బస్సులు డిపో వద్ద అందుబాటులో ఉంచామని, భక్తులు ఆర్టీసీ సేవలను



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షి తమని తెలిపారు. జాతరకు వెళ్లే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుందని ప్రకటించారు. పెద్దపల్లి నుండి జాతరకు బస్సులు నడుపుతామని వెల్లడించారు. కార్యక్రమంలో డిఎం ఆర్ ఎం భూపతి రెడ్డి, డి ఎం కల్పన, కె ఆర్ రెడ్డి, సర్పంచ్‌లు తలు మనోహర్ రావు, గంట రమేష్, కటికనపల్లి రవికుమార్, మస్రత్ తదితరులున్నారు.

# టెంపుల్ సిటీగా వేములవాడ అభివృద్ధే లక్ష్యం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:

టెంపుల్ సిటీగా వేములవాడను అభివృద్ధే చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వేములవాడలోని పలు సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. అనంతరం 10లక్షలతో భగవంత రావు నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఇప్పటికే రూ.150కోట్లు మంజూరు చేశామని, పనులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. అలాగే 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.



## ప్రయాణీకులకు కష్టకాలం..
# పట్టించుకోని అధికారులు

**-మేడారం వెళ్లే ప్రయాణికులకు**

**గోదావరిఖని డిపోలో ఇబ్బందులు**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



మేడారం మహాజాతరకు తరలివెళ్లే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేలాదిగా భక్తులు ప్రయాణి స్తున్న ఈ కీలక సమయంలో, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ నిలిచిపోవడం పెద్ద సమస్యగా మారింది.సాంకేతిక కారణాలను చూపుతూ మేడారం జాతర మార్గంలో డిజిటల్ లావాదేవీలు అందుబాటులో లేవని, కేవలం నగదు చెల్లింపులు మాత్రమే స్వీకరిస్తామని గోదావరిఖని డిపో మేనేజర్ ఒక ముఖ్య గమనిక విడుదల చేశారు.నేటి కాలంలో చాలా మంది నగదు తీసుకెళ్లకుండా డిజిటల్ లావాదేవీలపై ఆధారపడుతున్న పరిస్థితిలో, ఈ నిర్ణయం ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. బస్సు టికెట్లు కొనుగోలు చేయడానికి కూడా నగదు లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అవస్థలు ఎదుర్కొంటున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రయాణీకుల కష్టాలను పట్టించుకునే వారు లేరా? అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ముందస్తు ఏర్పాట్లు చేయడంలో, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.మేడారం వంటి విశాలమైన మహాజాతరకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోతే, పాలనపై ప్రజల నమ్మకం ఎలా నిలుస్తుందన్న ఆవేదన వ్యక్తమవుతోంది.డిజిటల్ లావాదేవీలు నిలిచిన సమయంలో, అదనపు నగదు కౌంటర్లు ఏర్పాటు చేయడం, ప్రయాణీకులకు మార్గనిర్దేశం చేసే సిబ్బందిని నియమించడం వంటి చర్యలు తీసుకోవాల్సి ఉండగా, కేవలం "సహకరించండి" అంటూ చేతులు దులుపుకోవడం బాధాకరమని ప్రయాణీకులు అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ నిర్లక్ష్యం భక్తుల అసంతృప్తికి దారితీసే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

# డబుల్ బెడ్ రూంలు ఇస్తామని మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



పేదలకు డబుల్ బెడ్ రూంలు ఇస్తామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని బస్ డిపో పక్కన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను, తిప్పాపూర్‌లో మూడవ బ్రిడ్జిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులలో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు నీడ కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 144 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. 5కోట్ల పైచిలుకు నిధులతో వాటి నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు. 2015లో గత ప్రభుత్వం తిప్పాపూర్ 3వ బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి అలాగే వదిలేశారని, కానీ ప్రజా ప్రభుత్వం 3వ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించామని, త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.